


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 03 జూలై 2025

పేజీలు 13


> ఆ అసిస్టెంట్ ఇంజనీర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తన హవా సాగించాడు. విధి నిర్వహణలో భాగంగా కావాల్సిన చోటికి పోస్టింగ్ వేయించుకున్నాడు. వేయించిన వారికి వేసుకున్న వారికి అగ్ర తాంబూలం అంది స్తూనే ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు పెంచుకుంటున్నాడన్న విమర్శలు ఉన్నాయి. ఆ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మున్సిపాలిటీలో పనిచేసిన అలాంటి పనులతో ఆయనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంలో ఆయనకు ఆయనే సాటి అని వినికిడి.




# అడ్డదిడ్డ పనుల్లో.. 'హా'లీస్ ఫేమస్!

- ఎక్కడ పనిచేసినా ఆ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రత్యేకం
- అక్రమ కాసుల కోసం కుల కాంట్రాక్టర్లతో చెట్టా పట్టాల్ పనులు
- చిక్కుల్లో పడేస్తున్న క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్, ఆ సింగిల్ టెండర్ ఆమోదం
- దర్యాప్తు సంస్థకు ఫిర్యాదు చేసేందుకు ఓ పాలకవర్గం సన్నద్ధం

నాసిరకం పనులు, ఎం బుక్ లేకుండా బిల్లు చెల్లింపు పై విజి"లెన్స్

02


సూర్య
16 Jun 2025 - Page 4
అనంతపురము శ్రీ సత్యసాయి
నాణ్యత పనులకు నగరపాలకలో తిలోదకాలు
అవినీతి ఆరోపణల్లో అసిస్టెంట్ ఇంజనీర్.!
- సొంత సామాజిక వర్గ కాంట్రాక్టర్లతో చేతులు కలిపి చేదు పనులు
- ఆ పనులు అన్నింటిపై విజి"లెన్స్" పెడితే పోస్టు ఊస్టింగే..

అక్రమ కాసుల వేటలోనూ అదే కులానికి చెందిన కాంట్రాక్టర్లకు ఎరవేసి వారితో చెట్టాపట్టాల్ వేసుకుంటూనే కొన్ని చేయకూడని పనులు చేశాడని తెలిసింది.

అనంతపురం నగరపాలక, మేజర్ న్యూస్



# పరిశ్రమలకు భూ సేకరణ పూర్తి చేయాలి

పిజిఆర్ఎస్ అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలి.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్: జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రగతి పనులకు మరియు పరిశ్రమలకు అవసరమగు భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్,ఈ సర్వే,ఆధార్ సీడింగ్,ఆడంగల్ కరప్షన్, ఆర్ఓఆర్,వెబ్ ల్యాండ్, తదితర అంశాలపై

మిగతా 02



# ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన ఎమ్మెల్యే

## ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే

ఎన్‌పికుంట, మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎన్‌పి కుంట మండలం గౌకనపల్లి పంచాయతీలోనీ కమ్మ గుట్టపల్లి లో ఇంటింటికి మన ఎమ్మెల్యే కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రతి ఇంటికి వెళ్లి వారి వారి సమస్యలను తెలుసుకున్నారు . సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి విచ్చేసినఎమ్మెల్యే కి గ్రామస్తులు హారతులతో

మిగతా 2లో



అనంతపురం నగరంలో

# దారుణం

- కట్టుకున్న భార్యని చున్నీతో చంపే ప్రయత్నం.
- చున్నీతో గొంతు పిసకటంతో పాటు, సూపర్ వాస్మల్, తాగించి, హత్య చేసే ప్రయత్నం
- పెనుగులాటలో తప్పించుకున్న భార్య
- స్థానికుల సాయంతో ఆసుపత్రికి,
- పోలీసులు విచారణ.

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.

వివాహం నూరేళ్ల బంధం, వివాహ బంధంలో ముగ్గురు ఆడపిల్లలు ఒక కూతురికి పెళ్లి కూడా చేశారు. ఎంతో ఆనందంగా సాగుతున్న వారి కుటుం బంలో ఒక్కసారిగా గొడవలు మొదల య్యాయి .20 సంవత్సరాల దాంపత్య జీవితంలో గొడవలు రావడంతో కట్టుకున్న భర్తే భార్యను చంపే ప్రయత్నం చేశాడు. హృదయ నిదారకంగా ఉన్న, ఈ సంఘటన అనంతపురం నగరంలో చోటు చేసుకుంది.

02

04

# కూటమి నేతలారా అటువైపు చూడండి!

మంచానికి పరిమితమైన పిల్లలకు రూ, 15వేలు వర్తించదా ?

ఆపన్నహస్తం కోసం ఓ నిరుపేద కుటుంబం ఎదురుచూపు

కలెక్టర్ కు మూడుసార్లు దరఖాస్తు చేసుకున్నా కనికరం కరువాయే









## ప్రాణం పోసే వైద్యులు దేవుళ్లతో సమానం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని, ప్రాణం పోసే వైద్యులు సాక్షాత్ ఆ దేవుళ్ళతో సమానం అని ఆవోపా సభ్యులు పేర్కొన్నారు. డాక్టర్స్ డే, సిఏ దినోత్సవాలను పురస్కరించుకొని ఆవోపా తరపున గుంతకల్లు పట్టణంలో ఉండే వైద్యులను, సిఏ లను బుధవారం సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆఓపా తరపున నిత్యం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అందులో భాగంగానే వైద్యులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. అన్ని వృత్తులలో కెల్లా ప్రాణాలు కాపాడే వైద్య వృత్తి ఎంతో గొప్పదని, వైద్యులను దేవుళ్ళతో సమానంగా చూడాలని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోనే అనాథ బాలురు ఆశ్రమంలో 40మంది పిల్లలకు డాక్టర్ వెల్చూరి రేణుకచే వైద్య పరీక్షల నిర్వహించి చిన్నారులకు కావలసిన మందులు ప్రోటీన్ పౌడరు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షులు దారా రామ్మోహన్, కార్యదర్శి కొప్పారపు సుబ్రహ్మణ్యం, కోశాధికారి కోటా రఘుబాబు, ఆవోపా కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రారంభం



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ కు నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్షులు కార్యదర్శి, సభ్యులు బుధవారం నుంచి సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనంగా ఎన్నికైనటువంటి రోటరీ క్లబ్ అధ్యక్షులు సుధీర్ కార్వా, కార్యదర్శి రవికుమార్ ఆచారి, సభ్యులు కలిసి గుంతకల్ పట్టణంలోని రైల్వే గ్రౌండ్ సమీపంలో ఉన్న వినాయక దేవాలయంలో పూజల నిర్వహించి అక్కడ ఉన్నటువంటి దాదాపు 50 మంది అభాగ్యులకు అల్పాహారం అందజేశారు. గతంలో మాదిరిగానే ఇకనుంచి కూడా క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## బోరు, నీటి ట్యాంకు ఏర్పాటుకు వినతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జోగొప్పకట్ట వీధి మూడో వార్డులో ప్రజలు తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ఇంటి అవసరాలు తీర్చుకునేందుకు బోరు, నీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి ఎం రాజేష్ కోరారు. బుధవారం స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సభలో సంబంధిత వినతిపత్రాన్ని వారు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మాల వీధిలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని వాపోయారు. ఇంటి అవసరాలు తీర్చుకునేందుకు రూ.300లు వెచ్చించి ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో బోరుతో పాటు నీటి ట్యాంకు ఏర్పాటు చేస్తే కాలనీవాసుల సమస్య కొంతవరకు తీరుతుందని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, సభ్యులు బండారు మోహన్, సూర్యనారాయణ, బాలు, తేజ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు భూ సేకరణ పూర్తి చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల పరిశ్రమలకు మరియు వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనులు చేయించాలని, పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండల తహసీల్దారులు,సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి వెళ్లాలి పరిశీలించినట్లు క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు ఉండాలన్నారు, సర్వే ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి పీజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి అందుకు సంబంధించిన ఆధారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అర్జీదారుల అందజేసిన అర్జీలకు సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్ ని గడువు లోగా పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. నాణ్యతతో రీ సర్వే పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన : ఎమ్మెల్యే

▸▸ మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికి గజమాల వేసి పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. పంచాయతీ లోని ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం లో ఏడాదిలో అమలు చేసిన ,పేదలకు రూ.4వేలకు పెన్షన్ల పెంపు కార్యక్రమంతో శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ , ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో రూ.15000 మంజూ రు చేశామన్నారు. అతి త్వరలో రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం కింద తొలివిడతగా రూ.7000 మంజూరుకు చర్యలు,ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందని వెల్లడించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కరపత్రం ద్వారా వెల్లడించారు.ఎన్నికలకు ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాది లోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని ప్రజల వద్దకు వెళ్లి సగర్వ ంగా చెబుదామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మిగతా వాటిని దశలవారీగా నెరవేరుస్తామని అన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వాళ్లు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెచ్చినట్లయితే వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే తెలిపారు. ఇది మా మంచి ప్రభుత్వమని ప్రజలకు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి తెలియజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు ,.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో పార్థసారథి వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి స్థానిక ప్రభుత్వ అధికారులు కూటమి పార్టీల నాయకులు మండల టిడిపి కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు , వంక మద్ది నరసింహులు, దండే రవి,తదితరులు పాల్గొన్నారు.

## అడ్డదిడ్డ పనుల్లో .. హ''రీష్ ఫేమస్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఆయన ధర్మవరం మున్సిపాలిటిలో పనిచేసిన ఆ వివరాలను కాసేపు పక్కన పెడితే అనంతపురం నగరపాలకలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా దగ్గరుండి ప్రోత్సహించిన కొన్ని పనులు ఏకంగా ఆయన ఉద్యోగానికే ఎసరు పెట్టాయని తెలుస్తుంది. అందులో ముఖ్యమైనవి నాసిరకం వస్తువుల కొనుగోలుకు జేఎన్టీయూ నుండి క్వాలిటీ .కంట్రోల్ సర్టిఫికెట్ తెప్పించడం, అదే అదే రూ34 లక్షలు విలువ చేసేసామాగ్రి సరఫరాకై తోటి కులస్తుడైన దుర్గప్పకు ఆమోదించేలా చేసి అక్రమాలకు తెరలేపడం నాసిరకానికి ( వీల్‌బార్స్, పుష్‌కార్ట్స్) పెద్ద పీట వేసి, కార్మికుల శ్రేయస్సును పక్కనపెట్టి ఆ సింగిల్ టెండర్ ఆమోదానికి తనవంతు బాధ్యత వహించడంలోను, ఎం బుక్ లేకుండానే కొన్ని బిల్లులు చెల్లింపుకు ఆజ్యం పోయడం, నాసిరకం వస్తువులను కూడా నాణ్యత కలిగిన వాటివిగా క్వాలిటీ కంట్రోల్ అథారిటీ వారిచే సర్టిఫై చేయించడంలో అసిస్టెంట్ ఇంజనీర్ పాత్ర కీలకంగా ఉందని తెలుస్తోంది. ఇలాంటి కొన్ని పనులు ఏకంగా ఆ అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగానికే ప్రస్తుతం ఎసరు పెట్టే పరిస్థితి తయారైందని తెలిసింది. పన్నుల రూపంలో చెల్లించిన ప్రజాసొమ్ము దుర్వినియోగంలో ఆ అసిస్టెంట్ ఇంజనీర్ పాత్రపై దర్యాప్తు సంస్థకు ఓ పాలకవర్గం కూడా ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నదనీ తెలిసింది. అదే జరిగితే దర్యాప్తు, నిఘా అధికారులు నిశితంగా పరిశీలన చేస్తే ఆ ఇంజనీర్ ఉద్యోగం భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడే అవకాశం కూడా లేకపోలేదని కొందరు విశ్రాంత ఇంజనీర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మండలంలో 50% సబ్సిడీతో పశువుల దాణా సరఫరా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక పశు వైద్యశాల నందు పాడి రైతులకు 50% సబ్సిడీతో దాణా బుధవారం డాక్టర్ మంజునాథ్ నాయకులు చేతుల మీదుగా సరఫరా చెయ్యడం జరిగింది. అనంతరం డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ పశువుల దాణాతో పశువులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని ఈ దాణాలో పశువులకు కవలసినటువంటి కార్బోహైడ్రేట్స్ మరియు ప్రోటీన్స్ సమతుల్యంగా ఉంటాయని సరైన మోతాదులో పశువులకు ఈ దాణాను ఇవ్వడం ద్వారా చూడి లో ఉన్న పశువులు ఆరోగ్యంగా ఉండి వాటికి పుట్టే దూడలు బలంగా పుడతాయాని అలాగే పాలిచ్చే ఆవులు అధిక పాల దిగుబడిని ఇస్తాయని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప మండలం నాయకులు, పశు వైద్య సహాయకులు మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో దారుణం

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం నగరంలోని భవానినగర్‌లో నివాసముండే మునీంద్ర (45) ధనలక్ష్మి (40)కి 20 సంవత్సరాల క్రితం వివాహమైంది.ముగ్గురు ఆడపిల్లలు సంతానం కలిగారు. గత కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమ య్యాయి . గొడవలు చిలికి చిలికి గాలివానగా మారాయి, నిన్నటి దినం మునీంద్ర ధనలక్ష్మి తో తీవ్రస్థాయిలో గొడవపడ్డాడనీ, చున్నీ తో మెడకు బిగించి హత్య చేసేందుకు ప్రయత్నించాడని, సూపర్ వాస్మాన్ తాపించి, హత్య చేసేందుకు ప్రయత్నం చేశాడని భార్య ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్తతో గొడవ జరిగినప్పుడు చుట్టుపక్కల వారు చూసి ఆసుపత్రికి తరలించారని, ఆవేదన వ్యక్తం చేసింది, సర్వజన ఆస్పత్రిలో అవుట్ పోస్ట్ పోలీసులు, ధనలక్ష్మితో ఫిర్యాదు స్వీకరించి స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించారు పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండలం కసాపురం గ్రామం నందు సుపరిపాలనకు ఏడాది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మొదటగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలం నుండి ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నింటిని ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తున్నారు. అవ్వ తాతలకు రూ.4000లపెన్షన్, మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు, ముఖ్యంగా సూపర్ సిక్స్ లో అతి ముఖ్యమైనది తల్లికి వందనం అమలు చేశారన్నారు. ఇంతకుముందు ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే డబ్బులు ఇచ్చేవారు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి డబ్బులు ఇచ్చి పేద కుటుంబాలకు ఎంతో మంచి చేసారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. త్వరలోనే రైతన్నలకు సాయంగా అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తారు. ఇంక మిగిలిన హామీలు కూడా త్వరలోనే నెరవేర్చి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్త శుద్ధిని నిరూపించుకుం టారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తామర పురుగు నివారణకు..
# అజ్ఞాస్త్రం మందు పిచికారి చేయాలి

### నెరమెట్ల, రాయంపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని నెరమెట్ల, రాయంపల్లి గ్రామ రైతులు అధిక శాతం మిర్చి సాగు చేస్తున్నారని, బ్యాడిగలో సాగైనా డబ్బి, కడ్డీ రకం మిర్చిలో తామర పురుగుల బెడద అధికంగా ఉందని, పురుగు నివారణకు అజ్ఞాస్త్రం అనే మందును పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం నెరమెట్ల, రాయంపల్లి గ్రామాల్లో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో విత్తనోత్పత్తి మిర్చి సాగు చేస్తున్నట్లు రైతుల నుంచి తెలుసుకున్నారు. మిర్చిలో తామర పురుగుల బెడద నివారణకు అజ్ఞాస్త్రం మందును సిఫారసు చేసి, అజ్ఞాస్త్రం తయారు చేసే విధానం పట్ల ఏవో రైతులకు అవగాహన కల్పించారు. పచ్చి మిరపకాయల పేస్ట్ ఒక కిలో, వెల్లుల్లి పేస్ట్ 500 గ్రాములు, వేపాకు ఐదు కిలోలు, పొగాకు ఒక కేజీ, నీరు 10 లీటర్లు, దేశి ఆవు పేడతో 10 లీటర్ల అజ్ఞాస్త్రం తయారు చేసే వీలుందని తెలిపారు. బాగా దంచిన వేపాకు, పొగాకు, పచ్చిమిరపకాయల ముద్ద, వెల్లుల్లి ముద్దను మట్టికుండలో వేసి పది లీటర్ల నీరు పోసి బాగా మరిగించాలని సూచించారు. ఇలా అయిదు సార్లు పొంగు వచ్చేవరకు మరగబెట్టి 48 గంటల వరకు చల్లార్చాలని అన్నారు. అనంతరం మిశ్రమాన్ని వడగట్టి, అందులో పది లీటర్ల గోమూత్రం పోయాలని తెలిపారు. అజ్ఞాస్త్రం 6 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పంటపై పిచికారి చేయాలన్నారు. దీంతో ఆకు ముడుత పురుగు, కాండం తొలుచు పురుగు నివారణ సాధ్యమన్నారు. అనంతరం నేరమెట్ల గ్రామ రైతు గానుగ ఎర్రి స్వామి సాగుచేసిన మొక్కజొన్న పంటను చేతుల స్థాయిలో పరిశీలించారు. యంత్ర పరికరాలు తైవాన్ స్ప్రేయర్స్, తార్ పాలిన్ కావాలని రాయంపల్లి రైతులు ఏవో దృష్టికి తీసుకుపోగా ఆయన వాటి ఏర్పాటుకు చర్యలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వెంకటరమణ, వి ఏ ఏ గంగాధర్, వీహెచ్ఎ మీనాక్షి, గ్రామ రైతులు ఓబుల్ రెడ్డి, వన్నారెడ్డి, భీమప్ప, గానుగ పెద్ద వన్నూరు స్వామి, జగన్నాథ్, రామస్వామి, వెంకటేశులు, మీనాక్షి, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.



### రాయితీ పశువుల దాణా పంపిణీ చేసిన మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం నుంచి వచ్చే పశువుల దాణ రాయితీ పంపిణీ కార్యక్రమాన్ని మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాదలూరు సచివాలయంలో బుధవారం పంపిణీ చేశారు. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పశువుల దాణ సబ్సిడీని పశు యజమానులు వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, కాదలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా గ్రామీణ రైతులు 2025-26 సంవత్సరానికి గాను తమ వ్యవసాయ పొలాలలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు పెంపకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో పి దివాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈనెల 10 వ తేదీ లోపు గ్రామ క్షేత్ర సహాయకులు లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మామిడి, జామ/తైవాన్ జామ, చీని, నిమ్మ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ 0.5 ఎకరాలు , మునగ, కొబ్బరి, యాపిల్ బైర్, నేరేడు, సీతాఫలం, చింత మల్లె - 0.25 ఎకరాలు నుండి ఎకరా వరకు, గులాబీ 0.25 ఎకరా నుండి 1 వరకు సాగు చేసేందుకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు తప్పనిసరిగా హార్టికల్చర్ దరఖాస్తు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, వన్ బి, అడంగల్, చిన్న సన్న కారు రైతు సర్టిఫికెట్, జాబ్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్ బుక్, కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, భూసార పరీక్ష కేంద్రం పత్రంను అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అనంతపురం రూరల్ మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పి. దివాకర్ తెలియజేశారు.

# ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

### ఉరవకొండలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం






**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వీరశైవ కళ్యాణ మండపంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వైకాపా ప్రజల తరపున పోరాటం చేస్తుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, 2024 లో 40 శాతం ఓట్లు సాధించి ఎక్కడ తన ప్రతిష్టను తగ్గించుకోలేదని గుర్తు చేశారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నేతలు వైయస్ జగన్ క్యాడర్ను దెబ్బ కొట్టాలని రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నట్లు మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సెక్స్ పేరుతో ప్రజలను నిలువునా మోసం చేశారని, కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు.

ప్రతి కార్యకర్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి, వైయస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రజల పక్షాన పోరాటాలు చేయాలని గుర్తు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు తెస్తూ అనే కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో పోస్టర్లను కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నేత ప్రణయ్ రెడ్డి, పార్టీ నాయకులు సిపి వీరన్న, ఉరవకొండ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రి స్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, నాయకులు అశోక్ కుమార్, బసవరాజు, ఏసీ ఎర్రి స్వామి, ఆసిఫ్, సర్మస్, మోపిడి సర్పంచ్ సిద్ధార్థ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 181 to 189/General Funds/15th FC/2025-26/TO |
| 2. | Scope of Work | Providing of CC Roads, drains and Chain link mesh in Anantapuramu Municipal Corporation |
| 3. | No.of works | 9 Nos |
| 4. | Estimate Cost | Rs. 2.40 to 30.00 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Commissioner
Municipal Corporation
ANANTAPURAMU.




### విత్తన శుద్ధి పంట ఎదుగుదలకు అన్ని విధాల తోడ్పాటు : ఏడిఏ సత్యనారాయణ

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** విత్తన శుద్ధి పంట ఎదుగుదలకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని ఏ డి ఏ సత్యనారాయణ తెలిపారు. బుధవారం మండలంలోని రాగులపాడు గ్రామంలో ఏవో మధుకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా ఏ డి ఏ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ రైతులకు విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు. వేరుశనగ విత్తడానికి ముందు ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. పొలంలో అక్కడక్కడ ఆముదం పంటను ఎర పంటగా సాగు చేస్తే లద్దే పురుగు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రతి రైతు తప్పనిసరిగా జొన్న, లేదా సజ్జ పంటలను పొలం చుట్టూ మూడు నుంచి నాలుగు వరుసలలో కంచ పంటగా వేయాలని గుర్తు చేశారు. పైరు 35 నుంచి 40 రోజుల కాల వ్యవధిలో ఉన్నప్పుడు ఎకరాకు 200 కేజీల జిప్సం వేయాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందే ప్రతి వ్యవసాయ పథకానికి గుర్తింపు సంఖ్య ప్రామాణికమని రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త వెంకటరమణ, గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.


**పుట్టపర్తి పురపాలక సంఘము**
**"ఇ" ప్రొక్యూర్‌మెంట్**

టెండర్ నోటీసు నెం.: 19/2025/E1 తేది: 01.07.2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|
| సాధారణ నిధులు | 5 నెం | 54.12 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ ప్రారంభం తేది: 02-07-2025 ఉ॥10.30గం॥లకు
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ చివరి తేది : 19-07-2025 సా॥ 5.00గం॥లకు
బీడ్ తెరిచే తేది : 19-07-2025 సా॥ 5.30 గం॥లకు

తదుపరి వివరములకు "http://tender.apeprocurement.gov.in/" "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

**ఆఫీసు చిరునామా:** కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ ఎ: 9515133115

కమీషనర్
**పుట్టపర్తి మునిసిపాలిటీ**



## పదవి విరమణ పొందిన హెల్త్ సూపర్వైజర్‌కు సన్మాన సభ

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న హెల్త్ సూపర్వైజర్ కోకిల వసంత పదవి విరమణ పొందడంతో బుధవారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రుషికేష్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రవిశంకర్, టిడిపి జిల్లా కన్వీనర్ మల్లికార్జున, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో అధికారులు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో గత కొన్ని సంవత్సరాల విధులు నిర్వహిస్తూ వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి ఆప్యాయంగా పలకరిస్తూ వైద్య సేవలు అందించారని, అలాంటి వ్యక్తి పదవి విరమణ పొందడం మాకెంత బాధాకరమని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఆమె చేసిన సేవలు గురించి పలువురు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబంతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథులు డాక్టర్లు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పదవి విరమణ పొందిన కోకిల వసంతకు పూలమాలవేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ విజయకుమార్, అశోక్, రాంబాబు, ఏఎన్ఎంలు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం..

**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**



కూడేరు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఎంతో బాధ్యతతో ప్రజలకు సేవ చేస్తున్నామని, "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" అనే కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ బుధవారం ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం, జయపురం గ్రామంలో పాల్గొని ఇంటింటికీ సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించి వారికి ప్రభుత్వం నుండి అందుతున్న లబ్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జయపురం గ్రామానికి సుపరిపాలతో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనటానికి చేరుకున్న మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. మంత్రి ఇంటికి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వము అందజేసే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.జయపురం గ్రామానికి చెందిన ఎస్.బేబీ,ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి చదువుతుంది,ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలికి తగిలిన గాయానికి సుమారు రూ.2 లక్షల ఖర్చులు అయిందని మంత్రికి తెలపగ బాధపడుతున్న బేబీని మంత్రి పరామర్శించి మెడికల్ బిల్స్ అన్నియు అందజేయాలని, ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని మంత్రి వారికి చూచించారు. ఇంకా ఏమైనా సస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకొని బేబీ తల్లిగారైన ఎస్.కవిత కు వితంతు పింఛన్ ను మంత్రి అందజేశారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జయపురం గ్రామంలోని 55 మందికి రైతులకు 105 రకం కందులను మంత్రి రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, లలితమ్మ, జిల్లా, మండల స్థాయి అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కూటమి నేతలారా అటువైపు చూడండి!

**మంచానికి పరిమితమైన పిల్లలకు రూ, 15వేలు వర్తించదా ?**


**ఆపన్నహస్తం కోసం ఓ నిరుపేద కుటుంబం ఎదురుచూపు**

**కలెక్టర్ కు మూడుసార్లు దరఖాస్తు చేసుకున్న కనికరం కరువాయే**

**ప్రభుత్వం చొరవ చూపాలంటున్న తల్లిదండ్రులు స్థానిక ప్రజానీకం**



100% వికలత్వంగా ధ్రువీకరిస్తూ జిల్లా వైద్యాధికారులు సమర్పించిన సదరం సర్టిఫికెట్



ANANTAPURAMU MUNICIPAL CORPORATION

ANANTAPURAMU MUNICIPAL CORPORATION e-PROCUREMENT – Tender Notice.

అనంతపురం, మేజర్ న్యూస్ : ఆ పాప నడవలేదు కదలలేదు. పూర్తిగా మంచానికే పరిమితం. ప్రభుత్వ వైద్యులు సైతం సదరం సర్టిఫికెట్ లో 100% మెంటల్ రిటార్డేషన్ వికలత్వం కలిగి ఉందని సర్టిఫికెట్ మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంచానికి పరిమితమైన వారికి రూ, 15వేలు అందజేస్తామని తెలియజేసింది. ప్రభుత్వ ఉద్దేశము లక్ష్యం మంచిదే అయినప్పటికీ దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడు అంటే బహుశా ఇదేనేమో. 100% శాతం రూ, 15 వేల ప్రభుత్వ పెన్షన్ కు ఆ పాప అర్హురాలు. తమ పాప మరికొంత కాలం జీవించేలా ఆ ప్రభుత్వ పెన్షన్ అందించండి మహాప్రభు అంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఆ నిరుపేద దంపతులు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడుసార్లు అర్జీలు కూడా సమర్పించుకున్నారు. అయితే కలెక్టర్ గారు అప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం వారు ఆ ఆదేశాలను తుంగలో తొక్కడం అనంత జిల్లాలో పరిపాటిగా మారిపోయింది. ఆ నిరుపేద కుటుంబానికి రోజంతా కష్టపడినా రూ. 500 కూడా కూలిగిట్టని పరిస్థితి. అలాంటిది ఆ పాపను బతికించుకోవడానికి వారు పడుతున్న కష్టం వర్ణనాతీతం. పుట్టుకతోనే మంచానికి పరిమితమైన ఆ చిన్నారిని ఓసారి కూటమి ముఖ్య నేతలు ప్రజాప్రతినిధులు పరిశీలించైనా తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటించిన రూ.15వేల పెన్షన్ అందిం చేలా జిల్లా అధికారులకు తమదైన రీతిలో తెలియజే యాలని స్థానిక ప్రజానీకం, మంచానికి పరిమితమైన ఆ పాప, తల్లిదండ్రులు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నారు.

## మెడికల్ కళాశాల మెస్ బిల్లుల అవకతవకలపై

# నిందితురాలు అరెస్ట్

**20 లక్షల గోల్మాల్ నేపథ్యంలో అరెస్టు చేసిన పోలీసులు**

**ఈ ఘటనలో ఓబులేశ్వరి అలియాస్ వాణి పై కేసు నమోదు**

**వివరాలను వెల్లడించిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్**













అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెస్ బిల్లుల వ్యవహారంపై దేశవ్యాప్తంగా దుమారం రేపిన నేపథ్యంలో నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువ చ్చింది. ఇందులో ప్రధాన సూత్రధారిగా వ్యవహ రించిన ప్రభుత్వ మెడికల్ కళాశాల హాస్టల్ అకౌంటెంట్ సాకే ఓబులేశ్వరి అలియాస్ వాణి ని టూ టౌన్ పోలీసులు బుధవారం ఉదయం అరెస్టు చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అందించిన ఫిర్యాదు మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సంబంధం చి 20 లక్షల మెస్ బిల్లులు అవకతవకలకు పాల్పడ్డారని ఈ అంశానికి సంబంధించి ప్రధాన వ్యవహారం అంతా అకౌంటెంట్ నడిపిందని పోలీసుల సమగ్ర విచారణలో తేలడంతో ఆమెను అరెస్ట్ చే శారు. ఈ సందర్భంగా సిఐ శ్రీకాంత్ యాదవ్ మాట్లాడు తూ ఈ అంశానికి సంబంధిం చి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అందించిన ఫిర్యాదు మేరకు కళాశాల పరిధిలో ఉన్న వివిధ విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారులను సిబ్బందిని సమగ్రంగా విచారించామని తెలిపారు. వారు అందించిన నివేదికల ఆధారంగా మెస్ బిల్లుల వ్యవహారంలో కీలకంగా వ్యవహరించి మొత్తం బిల్లులను తప్పుదోవ పట్టించిన వ్యవహారంలో ఈమె అత్యంత కీలకంగా వ్యవహరించిందని దర్యాప్తులో తేలిందని తెలిపారు. దీంతో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఆమెను అరెస్టు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆమెను రిమాండ్ కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

**సూత్ర"ధారులు" ఎవరు**

ప్రభుత్వ మెడికల్ కళాశాల అంశం కు సంబంధించి అత్యంత కీలకంగా వ్యవహరించిన ప్రధాన సూత్రధారులు ఎవరు అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. భారీ మొత్తంలో మెస్ బిల్లులు తప్పుదోవ పట్టించిన వైనంలో మెడికల్ కళాశాలకు సంబంధించిన సిబ్బంది వ్యవహారం ఉన్నతాధికారుల ఆదేశాల నేపథ్యం వంటి అనేక ప్రశ్నలు ప్రస్తుతం ఉత్పన్నమవుతున్నాయి. ఈ అంశాన్ని ముందు నుంచి నడిపిన ప్రధాన సూత్రధారులు ఎవరు ఉంటారనేది ప్రస్తుతం అటు జిల్లాతో పాటు ఇటు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన చర్చనీ అంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఆమెను అరెస్టు చేస్తే మిగతా వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో తప్పుదోవ పట్టిన మొత్తం డబ్బులను రికవరీ చేస్తారా లేక మరే కొత్త సమస్య తీసుకువస్తారా అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

## టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గుమ్మనూరు ఈశ్వర్**



గుత్తి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం గుత్తి పట్టణంలో దాసరి కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని అన్నారు. గత వైకాపా ఐదు సంవత్సరాల పాలనలో అమ్మ ఒడి పేరుతో ఇంటికి ఒక్కరికే డబ్బులు వేస్తే కూటమి ప్రభుత్వం పాలనలో ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అందరికి తల్లికి వందనం పథకం నగదును తల్లి ఖాతాల్లో కి వేసిన చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోని వాటిని పరిష్కారం చేస్తామని తెలిపారు. దీపం 2పథకం క్రింద ఏడాదికి మూడు సిలిండర్ లు ఉచితం అందజేస్తున్నారు. అన్నదాత సుఖీభవతో ఆగస్టు నెలనుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామన్నారు. వీటితో పాటు ఇచ్చిన హామీలను నెరవేరుస్తు ఇది మంచి ప్రభుత్వం అని చంద్రబాబు నాయుడు సుపరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్దివలి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాధవ్, సర్పంచ్ లింగమయ్య, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనే ధ్యేయం : ఎమ్మెల్యే



అనంతపురం, మేజర్ న్యూస్ : టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమములో భాగంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కార్యాలయము నందు వచ్చిన ప్రజలకు సందర్శకులకు జిల్లా క్షయ నివారణా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ఆధర్వములో క్షయ వ్యాది నివారణా చికిత్సవిధానము పైన అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో యంయల్ ఏ వచ్చిన ప్రజలు సందర్శకుల చేత క్షయ నివారణ కొరకు తామందరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో క్షయ వ్యాది గ్రస్థులకు ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమములో భాగంగా పోషకాహార కిట్స్ పంపిణి చేయుటకు నావంతు సహాయ సహకారం ఇస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ మూర్తి, నాయి బ్రాహ్మణ పెడరేషన్ డైరెక్టర్ కొండన్న, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గంగారాం, శ్రీనివాసరెడ్డి, క్షయ వ్యాధి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు త్వరగా ఈకేవైసి చేయించుకోవాలి



తాడిపత్రి మేజర్ న్యూస్: రైతులు పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీని త్వరగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఊరు చింతల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించా రు. గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే విత్తన శుద్ధి చేసిన తర్వాతే పంటను విత్తుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల మేరకు పంటపాగు చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన సదస్సు




బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం నందు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ అధ్యక్షతన మహిళలు పిల్లల భద్రత మరియు శక్తి ఆప్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ధర్మదేవ్ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ శ్రీనివాసులు నరసింహ యశోద చందన శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శక్తి యాప్ పైన అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. ధర్మదేవ్ హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి 60 ఏళ్ల వరకు దశలవారీగా వివిధ చట్టాలు ఉన్నాయని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ఎన్ రవికుమార్ కొయ్య శ్రీనివాసులు రాజ మహమ్మద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి ఓబిలేసు ఆనందు నాగేంద్ర రామాంజనేయులు సామకోటి శంకర ఉదయ్ హరీష్ పాల్గొన్నారు. కానిస్టేబుల్ యశోద చందన విద్యార్థులకు శక్తి ఆప్ డౌన్లోడ్ చేయించి అందులో ఉన్నటువంటి ప్రత్యేకతలను గురించి తెలియజేశారు.

## బీసీ విద్యార్థులకు సీట్లు పెంచండి

**- బీసీ సంక్షేమ శాఖ డిడి కి విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య కానుగుణంగా సీట్లు పెంచాలని బీసీ విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కౌశారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోని క్లోజ్ అయిన వసతి గృహాలను అవసరం ఉన్న చోట అందుబాటులోకి తేవాలన్నారు. గుత్తి పట్టణంలో ప్రీ మెట్రిక్ బాలికల గృహాన్ని ఏర్పాటు చేయాలని, అనంతపురం నగరం లో ప్రీ మెట్రిక్ బాలికలవసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాల కళాశాలలకు అనుకూలంగా వసతి గృహాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను వసతులను కల్పించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బిసి చక్రధర్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్ యాదవ్ , బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు అశ్వర్థ పార్థు,నరేష్, తేజ,అంజి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే లక్ష్యం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే మా లక్ష్యం అని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన "సుపరిపాలన లో తొలి అడుగు....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు ....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో ఏడాదిగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. అనంతరం రచ్చకట్ట సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి నేరుగా పలు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000 లు, రూ.15,000 లు పెంచి పేదలకు ఆర్థిక భరోసా ను కూటమి ప్రభుత్వం కల్పించింది. అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే శ్పౌజు కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేసి కన్నీళ్లు తుడిచి, ధైర్యాన్ని ఇచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయితే, గత వైసీపీ ప్రభుత్వం శ్పౌజు కింద ఇవ్వకుండా వితంతు మహిళలు కన్నీళ్లు పెట్టుకుండే లాగా చేసారని విమర్శించారు. అంతేకాదు ఒక నెల పింఛన్ తీసుకోకుంటే పింఛన్ల డబ్బులు ఎగ్గొట్టిన చరిత్ర జగన్ ది, అయితే కూటమి ప్రభుత్వం మాత్రం 3 నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే అవకాశం కల్పించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ మేరకు 3 కోట్ల రూపాయల ఖర్చుతో గార్లదిన్నె మండలం, జంబూలదిన్నె గ్రామం వద్ద చీని ప్రాసెసింగ్ యూనిట్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలం నరస నాయుడు , టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి రామలింగారెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , గేట్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ పాండు , చల్లా నాగరాజ్, డి సి చైర్మన్ చంద్రశేఖర్ గుత్తా హరి నాయకులు, కార్యకర్తలు, బూత్, యూనిట్ క్లస్టర్ ఇంచార్జి లు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి**

**- రోగులకు సేవలలో అలసత్వం ప్రదర్శించరాదు - వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

అనంతపురం, మేజర్ న్యూస్, : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది ( ఎఫ్ఎన్ఓ) తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. రోగులకు సేవలు అందించే విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని ఆదేశించారు. వైద్య సిబ్బందిపై అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు వైద్య సేవలను అందించడంలో వసూళ్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరించారు.



ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలనను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయని వాటిని పరిగణలోకి తీసుకొని వారిపై నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. డబ్బులు వసూలు చేసినట్లు వైద్య సేవలలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు ఆరోపణలు వస్తే మెమోలను జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం అందించకుండా విధులకు డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

**ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో**

## జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: జూలైలో జరిగే జూనియర్ సివిల్ జడ్జి ఉద్యోగ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు మోడల్ పరీక్షను ఐఏఎస్ ఆద్వర్యంలో శుక్రవారం మోడల్ పరీక్ష నిర్వహిం చారు. ఐఏఎల్ ఆద్వర్యంలో నమూనా పరీక్ష ప్రశ్నా పత్రాలను ముద్రించినట్లు ఐఏఎల్ జిల్లా జిల్లా అధ్యక్షులు ఎస్.అబ్దుల్ రసూల్, ప్రధానకార్యదర్శి వేణుగోపాల్ లు తెలిపారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఏఎల్ దేశ వ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలపై పోరాడుతూ, న్యాయవాదుల్లోవృత్తి నైపుణ్యం పెంచేందుకు, న్యాయమూర్తుల, న్యాయవాద సంఘాల సమన్వయం కోసం పని చేస్తున్న ఏకైక సంఘం ఐఏఎల్ అని కొనియాడారు. చట్టాలలోని లోపాలను సవరించేందుకు, సామాన్యులకు న్యాయం చేసేందుకు దోహధపడే విధంగా విశేష కృషి చేస్తోందన్నారు. జేసీజే మోడల్ టెస్ట్ ద్వారా అభ్యర్తుల్లో ఒత్తిడి తగ్గించి, విశ్వాసంతో పరీక్ష రాసేందుకు ఇటువంటి పరీక్షలను ప్రతి పరీక్షకు ముందు ఐఏఎల్ నిర్వహిస్తోందని దీనిని అభ్యర్థులు సక్రమంగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జె.రాజా రెడ్డి,ఆర్.ఎల్. నరసింహావర ప్రసాద్,యం. నారాయణస్వామి, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షుడు ధర్మసింగ్ నాయక్, నాగార్జున గుప్తా, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

**- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం**

హిందూపురం మేజర్ న్యూస్:స్థానిక పట్టణం లోని సూగూరు లో బుధవారం సూపరిపాలన లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సూగూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. అనంతరం సూగూరులో ఉన్న ప్రతి ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ఏడాది పరిపాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ప్రతి ఒక్కరు ఇది మంచి ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, బాలాజీ, కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, ఆయుబ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బీవనహళ్లి ఆనంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్త రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు, జే.వి. ఎస్. అనిల్ కుమార్, ఆర్.ఎమ్.ఎస్. షఫీ, భాస్కర్(బాచి), లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, మండల కన్వీనర్ రాము, అంజాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏడాది పాలనపై ప్రతి ఇంటా హర్షం వ్యక్తమవుతోంది

**-సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-ఆత్మకూరు మండలం ముట్టాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సునీత**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఏడాది పాలనపై ప్రతి ఇంటా హర్షం వ్యక్తమవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం ముట్టాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీతకు గ్రామంలోకి ఘనస్వాగతం పలుకుతూ ఆహ్వానించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఉద్యోగాల కల్పన, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు వంటి వాటి గురించి వివరించారు. ప్రస్తుత పాలనపై ఎంత మేరకు సంతృప్తిగా ఉన్నారన్నది అడిగి తెలుసుకున్నారు. అన్ని అంశాలను మై టీడీపీ యాప్ లో అప్ లోడ్ చేశారు. ఎమ్మెల్యే సునీతకు వెళ్లిన ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించింది. అనంతరం గ్రామంలోని సచివాలయంలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. అక్కడే మొక్కలు నాటారు. అలాగే గ్రామంలో గ్రీన్ కో రాయల విండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత తాగునీటి ప్లాంట్ ను ప్రారంభించారు. మంచి నీటిని ఎవరూ వృథా చేయకుండా చూసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఏడాది కాలంలో రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపించామన్నారు. కొన్ని చోట్ల గత ప్రభుత్వం నిర్వాకం వలన పథకాలు అందడం లేదని.. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి.. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

**-క్లస్టర్, యూనిట్, కె ఎస్ ఎస్, బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలి**

ఆత్మకూరు. మండల కేంద్రంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించి పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మనం ఏడాది కాలంలో చేసిన ప్రతి పని గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. బూత్ ఇన్ ఛార్జిలతో పాటు యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కేఎస్ఎస్ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

## డోర్ టు డోర్ టిడిపి కార్యక్రమానికి విశేష స్పందన



**రామగిరి మేజర్ న్యూస్** ఏడాది పాలనపై ప్రతి ఇంట హర్షం వ్యక్తం అవుతుంద ని మండల టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరం దామయాదవ్ పేర్కొ న్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరి టాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం రామగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డోర్ టు డోర్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఉద్యోగాల కల్పన, మెగా డీఎస్సీ వంటి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రస్తుత పాలనపై ప్రజలు ఎంత మేరకు సంతృప్తిగా ఉన్నారన్నది అడిగి తెలుసుకున్నారు. అన్ని అంశాలను మై టీడీపీ యాప్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద మంచి స్పందన కనిపించిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, బిసి సెల్ చిత్తరంజన్, నాగేష్ నాయుడు, పేపర్ శ్రీనివాసులు పోలేపల్లి మురళి , గుర్రం శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్, ఆవుల ముత్యాలు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 31 లోపు పండ్ల మొక్కలు నాటాలి

**-: ఏపీడి లక్ష్మీనారాయణ**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల మండల పరిషత్ కార్యాలయ భవనంలో బుధవారం ఉపాధి హామీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీడి లక్ష్మీనారాయణ, ఏపీవో శివన్న పాల్గొన్నారు. ఏపీడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ ఉపాధి హామీ కూలీలను పెంచాలని, పండ్ల తోటలో పెంపకం పై రైతులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి మొక్కలు నాటాలని తెలియజేయాలన్నారు. ఈ నెల 15వ తేదీ లోపు పండ్ల తోటల పెంపకంపై గుంతలు పూర్తిచేయాలని అదేవిధంగా ఈనెల 31 లోపు మొక్కలను నాటాలని ఏపీడి లక్ష్మీనారాయణ ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. కంపోసిట్, ఫీట్ సో ఫిట్స్, ఫారం ఫండ్స్ అప్డేట్స్ తదితర వాటిపై ప్రత్యక్ష సమీక్ష నిర్వహించినట్లు ఏపీవో శివన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈ టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు జయ రంగప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ శిశు పాలుడు జగన్మోహన్ రెడ్డి

**-ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గోరంట్ల మండలం వానవోలు పంచాయతీ కొలింపల్లి గ్రామంలో మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గ్రామంలోని ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు. సమస్యలును అప్పటికప్పుడు అధికారుల సమక్షంలో పరిష్కరించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. జగన్ కలియుగ శిశు పాలుడని తప్పు మీద తప్పులు చేసుకుంటూ వెళుతున్నన్నారు. ప్రజా సమస్యలపై గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నరసింహారావు తహసీ ల్దార్ మారుతీ, కన్వీనర్ బాలకృష్ణ చౌదరి,గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్, ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, మాజీ కన్వీనర్ సోము, మాజీ ఎంపిపి విద్య ధరణి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, హరి, ఉత్తమరెడ్డి, నీడిమామిడి, బేలాల చెరువు చంద్ర, ఉమశంకర్, లక్ష్మీ పతి, విక్రమ్ గౌడ్, రవి, అజుము, గిరి, రూషబాదేవుడు, చాంద్ బాషా, రమణ, బొబ్బిలి రాంమోహన్, కన్నారెడ్డి, యూనిట్ ఇన్చార్జులు, భూత్ ఇన్చార్జులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన పలువురు వైసిపి నాయకులు

**- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చందకచర్ల గ్రామపంచాయతీ కు చెందిన పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, పలు కుటుంబాలు వైసిపి పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు వారు పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్ నాగరాజు, ఎక్స్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ రంగే గౌడ్, జనరల్ సెక్రెటరీ మారుతి రెడ్డి, చందకచెర్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురు న్యాయవాదులు బిజెపిలోకి చేరిక

**-రాష్ట్రానికి ఆదర్శంగా ధర్మవరం అభివృద్ధి -మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం 9వ వార్డుకు చెందిన ప్రముఖ న్యాయవాదులు రామానా యుడు, రంజిత్ తదితరులు బుధవారం వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి వీరిని ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బలమైన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇంత సమగ్ర అభివృద్ధిని చూసి ఆకర్షితులైన రామానాయుడు, రంజిత్ గార్లు బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు, ధర్మవరం పట్టణంలోని బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్ను మంత్రి సత్య కుమార్ చొరవతో మంజూరు చేయించారని, పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడనుందని హరీష్ బాబు వివరించారు. అదేవిధంగా, బత్తలపల్లి మండలంలో వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు కోసం భూముల పరిశీలన పూర్తయ్యిందని, రైతులకు శాస్త్రీయ పద్ధతులు అందించేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుందని చెప్పారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రోత్సహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచుతున్నాయని, త్వరలో మరెంతోమంది నాయకులు, ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరబోతున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ

**- ఉష శ్రీ చరణ్**

**రొద్దం, మేజర్ న్యూస్ :** చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ పోస్టర్లను వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ విడుదల చేశారు. బుధవారం రొద్దం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పొగాకు రామచంద్ర, సి నారాయణ రెడ్డి, తిమ్మయ్య, నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, వినయ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దేవా నరేష్ యాదవ్ మృతి బాధాకరం

**-ఘన నివాళులర్పించిన మంత్రి ఎస్ సవిత**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని మల్లాపల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దేవా నరేష్ యాదవ్ గత ఇరవై రోజులు క్రితం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మృతి చెందాడు. రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత కొత్తపల్లి గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి నరేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అలాగే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, నరేష్ మృతి బాధాకరమన్నారు. మంత్రితో పాటు దేవా నరసింహులు, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, మల్లపల్లి మొహమ్మద్, శ్రీనివాసులు, మహేంద్ర, వెంకట రెడ్డి, నిడిమామిడి, షేక్ అబ్బుతుల్లా, గిరిధర్ గౌడ్, బుషభ, చాంద్ భాషా, వెంకటేష్, అనుమోలు హరి, గంగంపల్లి సుబహాన్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సిబ్బందితో ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏపీఓ భాగ్యలక్ష్మి, ఎన్ఏర్ఈజీయస్ జేఈ దామోదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధిహామి సిబ్బంది, టెక్నికల్ , ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ భాస్కర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 19 పంచాయితీలలోను ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమంలోను ఉపాధి సిబ్బంది భాగస్వాములు కావాలని తెలియజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో ఉపాధిహామి సిబ్బంది ముందుండాలని సూచించారు. అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వంతో కలిసి నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామి టెక్నికల్ అసిస్టెంట్లు ప్రభాకర్ ,హరినాథ్, సరస్వతి, శివానంద రెడ్డి, మోహన్ , రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోందిలో రైతులకు సూచనలు



కదిరి, మేజర్ న్యూస్ :గౌకనపల్లి, తూర్పునడింపల్లి పంచాయతీలలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఖరీఫ్-2025 సంబంధించి పొలం పిలుస్తోంది కార్యక్ర మంలో రైతులకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మేకల వెంకటరమణ సాగుచేసిన వేరుశనగ పొలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముందస్తుగా విత్తిన వేరుశనగ పొలం 30 - 40 రోజుల పూత దశలో ఉన్నది .,రైతుల అందరితో కలిసి పొలం పరిశీలించిన పిదప ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రసం పీల్చు పురుగులతో పాటు, ఆకు ముడత పురుగు ఉండటం గమనించారు. రసం పీల్చు పురుగులైన తామర పురుగు, పేను బంక, ఆకుపచ్చదోమ తో పాటు ఆకు ముడత పురుగు ఉండటం గమనించాము.పురుగుమందుల యాజమాన్యం పై పూర్తి అవగాహన ఆయా రైతులలో కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, కిరణ్ కుమార్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## 9న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

### సిఐటియు నాయకులు పిలుపు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు జులై 9వ తేదీన జరుగు సమ్మెను జయప్రదం చేయాలని కార్యక్రమంలో భాగంగా హిందూపురం పారిశ్రామక వాడలో ఫ్యాక్టరీల యాజమా న్యాలకు సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోర్స్ రద్దు చేయాలని గార్మెంట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ 8 గంటల పని విధానం సూపర్వైజర్స్ వేధింపులు ఆపాలని ఈ డిమాండ్లు అమలు చేయాలని జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ రామకృష్ణ, పాల్గొన్నారు.

## పాముదుర్తిలో అంగన్వాడీల ర్యాలీ

### - ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోందంటూ బుధవారం ర్యాలీ నిర్వహించారు. సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు, తల్లులు, చిన్నారులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. మూడేళ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఆట్లపాటలతో కూడిన విద్యతో పాటు చిన్నారుల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం కూడా అందిస్తారని వివరించారు. ఆరేళ్లు నిండిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం

### - హాజరైన ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి



మడకశిర మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ బీకే పార్థసారథి తెలిపారు. మండల పరిధిలోని చందకచర్ల, గౌడనహళ్లి గ్రామాలలో బుధవారం గడపగడపకు వెళ్లి ప్రజా సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వారు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీ బీకే పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ క ల్లుమరి నాగరాజు, క్లస్టర్ కన్వీనర్ లు కోట్ల రంగే గౌడ, మురళి బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు తిమ్మప్ప, యూనిట్ కన్వీనర్ నరసింహాప్ప, బూత్ కన్వీనర్ లు సోముశేఖర్, సన్న హనుమంతు, హరీష్, కో కన్వీనర్ గంగాధర్ మాజీ కో ఆప్షన్ మెంబర్ అశ్వర్థ నారాయణ, మాజీ డీలర్ ఈర మాలే గౌడ, డీలర్ మహబూబ్ బాషా,ఆయకట్టు ప్రెసిడెంట్ క్రిష్టప్ప, టీడీపీ సీనియర్ నాయకులు ముత్యాలప్ప నాగప్ప, బుడ్డప్ప, చౌడప్ప, నరసింహాప్ప, రాము, సత్య నారాయణ, టైలర్ నాగరాజు,బడిగి రంగప్ప, మాజీ డీలర్ గోపాలప్ప, యాని మేటర్ రామాంజి నేయులు, టీడీపీ యువ నాయకులు నరేష్ మూర్తి,జనసేన నాయకులు ప్రసాద్ మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు ఆయకట్టు ప్రెసిడెంట్ లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంగళమ్మ చెరువులో మామిడి వృక్షాలు నరికివేత..

### - లబోదిబో మంటున్న బాధితులు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామ సమీపంలో మురారి వీరనారప్పకు చెందిన మామిడి వృక్షాలను గుర్తు తెలియని వారు నరికి వేశారు. మూడు సంవత్సరాల వయసు గల దాదాపు 300 వృక్షాలను గుర్తుతెలియని వారు నరికి వేశారని బాధిత రైతు వీరనారప్ప పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి గ్రామ సమీపంలో కల మామిడి వృక్షాలను పెద్ద సంఖ్యలో నరికి వేశారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం 30 వృక్షాలను గుర్తు తెలియని వారు నరికి వేయగా, ఆ సమయంలో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశామని, ఆ ఘటనలో ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు వాపోయారు. తమ దాయాదులు వృక్షాలను నరికి వేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి మామిడి మొక్కలను సాగు చేయగా, మూడు సంవత్సరాల తర్వాత వాటిని నరికి వేశారని, కంటికి రెప్పలా కాపాడుకున్న వృక్షాలు నరికివేతకు గురి కావడంతో బాధితులు పొలంలో కన్నీరు మున్నీరయ్యారు. గత ఏడాది వృక్షాలను నరికి వేసిన సమయంలో నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తిరిగి పెద్ద ఎత్తున వృక్షాలు నరికివేతకు గురయ్యాయని, ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## పదవి విరమణ పొందిన పిహెచ్ వర్కర్ నరసమ్మకు ఘన సన్మానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ రెగ్యులర్ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న నరసమ్మ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పట్టణంలో నంది సర్కిల్ అంబేద్కర్ భవన్ నందు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, బాలాజీ, పదవీ విరమణ పొందిన మున్సిపల్ పిహెచ్ వర్కర్ నరసమ్మకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ పిహెచ్ వర్కర్ పారిశుద్ధ కార్మికురాలుగా సేవలు అందించి పదవీ విరమణ తరువాత శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, వాల్మీకి బెవనహళ్లి ఆనంద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కౌన్సిలర్ సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మమ్మ, కూటమి నాయకులు ఆకుల ఉమేష్, సుమోశీన, జయసింహ, మోద శివ కుమార్, ఎంహెచ్ ఓ శోభన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, పక్కిరప్ప, మోహన్ బాబు, మెకానిక్ నాగరాజు, ఆంజనేయులు, మెకానిక్ నాగరాజు, శ్రీనివాస్, వెంకటేష్, చక్రవర్తి, రాజు, పదవి విరమణ పొందిన పిహెచ్ వర్కర్ నరసమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తోంది



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవ సాయ శాఖ మండల ఏవో శ్రీకృష్ణ నిర్వహించారు ఇందులో రైతులకు పంటల పెట్టుబడి గురించి చీడపీడలు పంటల సస్యరక్షణ గురించి మెలకువలను తెలియజేశారు రైతులు ముఖాముఖిగా తమ సమస్యలను ఏవోతో అడిగి తెలుసుకొన్నారు పరిగి మండలానికి కొత్తగా విచ్చేసిన వ్యవసాయ అధికారి శ్రీకృష్ణని పెద్దిరెడ్డిపల్లి రైతులు ప్రజా ప్రతినిధులు సాధారణంగా ఆహ్వానం పలికారు, కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి జూలరెడ్డి ఉద్యాన సహాయకులు అనిల్ కుమార్ గ్రామ రైతులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### - డిప్యూటీ ఎంపీడీఓ దామోదర్ రెడ్డి



పామిడి, మేజర్ న్యూస్ : పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ ఎంపీడీఓ దామోదర్రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ప్రజలు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసకువచ్చారు. పట్టణంలో ఎస్బీఐ కాలనీ వెనుక కాలనీలో సీసీ రోడ్లు మాత్రమే నిర్మించడంతో డ్రైనేజీ సమస్య తలెత్తుతోందన్నారు. బీసీసీ రోడ్డుపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ అశ్వర్థమ నాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, గౌస్పీరా, సంజీవకుమార్, శివ, బొమ్మా మోహన్ కృష్ణ, ధనుంజయ, లక్ష్మిదేవి తదిత రులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు 16 నూతన ద్విచక్ర వాహనాలు

# జెండా ఊపి ప్రారంభించిన ఎస్పీ..

## – ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు : జిల్లా ఎస్పీ వి.రత్న




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన, 1-బుల్లెట్ వాహనం, 15-అపాచి వాహనాలు,5-శక్తి వాహనాలును జిల్లా పోలీసు కార్యాలయంలో పూజలు అనంతరం జిల్లా ఎస్పీ వి.రత్న బుధవారం ప్రారంభించారు.

వీటిని డ్రైవ్ చేసే సిబ్బందికి హెల్మెట్ తో పాటు ఈ వాహనాలకు సైరన్, బ్లింకర్స్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం, క్రౌడ్ కంట్రోల్ చేయడానికి అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. జిల్లాలోని 3, సబ్ డివిజన్ లలోనీ ట్రాఫిక్ నియంత్రణ కోసం హిందూపురం , ధర్మవరం ,పుట్టపర్తి సబ్ డివిజన్లకు ఈ వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. శాంతి భద్రతల సమస్యలు లేదా అవాంఛనీయ ఘటనలు తలెత్తినప్పుడు ట్రాఫిక్ స్తంభించిన సమయాలలో క్లియర్ చేయడానికి ఈ టూవీలర్ల ద్వారా వేగంగా చేరుకొని పరిస్థితులను అదుపు చేయడానికి ఇవి బాగాదోహదపడతాయన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెరగడంతో ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తారని భావిస్తున్నామన్నారు. ఎక్కడైనా ఫోర్ వీలర్ వెళ్ళలేని ప్రాంతాలలో టూ వీలర్స్ వెళ్ళి అక్కడ ట్రాఫిక్ సమస్యను తగ్గించి, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలనే ముఖ్య ఉద్దేశ్యం తో పని చేస్తాయన్నారు. అత్యాధునిక టూవీలర్లను జిల్లా పోలీస్ శాఖకు అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిజిపి శ్రీ హరీష్ కుమార్ గుప్త వీరికి ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, విజయ్ కుమార్ , నరసింగప్ప, శివ నారాయణస్వామి, ఆదినారాయణ, హేమంత్ కుమార్, కెవి మహేష్, ఆర్ ఐ లు వలి, మహేష్,ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వలస పక్షులతో ఒరిగింది శూన్యం - మంత్రి సవిత

## – బుదిలి వద్ద వంతెన నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పంచాయతీ వాసులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నాని, 2027 నాటికి చిత్రావతి నదిపై వంతెనను నిర్మించి వినియోగంలోకి తీసుకొస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. గోరంట్ల మండలం బూదిలి పంచాయతీ చిత్రావతి నదిపై రూ.8.52 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సవిత బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ చిత్రావతి వరదల సమయంలో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగా, చిత్రావతి నదిపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. రూ.8.52 కోట్లతో బూదిలి గ్రామం వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామన్నారు. మరో రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం : జాతీయ ఉపాధి హామీ నిధులతో గోరంట్ల మండలంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామని, 70 గోకులం షెడ్లతో పాటు 40 నీటి తొట్టెలు ఏర్పాటు చేశామని మంత్రి సవిత తెలిపారు. బూదిలి పంచాయతీలో ఇప్పటికే రూ.20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించినట్లు వెల్లడించారు. మరో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

వలస పక్షులతో ఒరిగింది శూన్యం : వలస పక్షుల రాజకీయాలతో పెనుకొండ నియోజక వర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, వారి వల్ల ఒరిగిందేమీ లేదని మంత్రి సవిత విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నరసింహారావు తహసీల్దార్ మారుతీ, కన్వీనర్ బాలకృష్ణ చౌదరి,గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్, ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, మాజీ కన్వీనర్ సోము, మాజీ ఎంపిపి విద్య ధరణి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, హరి, ఉత్తమరెడ్డి, నీడిమామిడి, బేలాల చెరువు చంద్ర, ఉమశంకర్, లక్ష్మి పతి, విక్రమ్ గౌడ్, రవి, అజుము, గిరి, రూషబాదేవుడు, చాంద్ బాషా, రమణ, బొబ్బిలి రాంమోహన్, కన్నారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం నుండి పేదరికాన్ని దూరం చేస్తాం

## – సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని గుమ్మగట్ట మండలం కే పి కుంట గ్రామంలో బుధవారం తలారి రాము ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు ఆయన వివరించారు. పేదరికాన్ని ప్రతి కుటుంబం నుండి దూరం చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పెంచిన రూ.వెయ్యి పించను కలుపుకొని రూ.4వేలు అందుకొన్న అవ్వా, తాతల్లో ఆనందం అగుపిస్తోందన్నారు. ఇంట్లో బడికివెళ్ళే పిల్లలు ఎంత మంది ఉంటే అందరికీ ఏడాదికి ఒక్కరికి రూ.13వేలు చొప్పున తల్లికి వందనం అందుకున్న తల్లుల్లో పట్టలేనంత సంతోషం కానవస్తోందన్నారు. అదే విధంగా ఏడాదికి 3 ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు అందుకునే ప్రతి గృహిణిలో కూటమి ప్రభుత్వం పట్ల కృతజ్ఞతభావం వెల్లివిరుస్తోందన్నారు. ఏడాది కాలంలో ప్రజలు ఊహించినదాని కంటే ఎక్కువ సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న సందర్భములో ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉంటూ ఆశీర్వదించాలని కాలవ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న, కాంట్రాక్టర్ బోనబావి దుర్గేశ్, కెపి కుంట రాము, బుల్లెట్ ఈరన్న ,బేలోడు సంజీవ పై దొడ్డి రాజు, వీరాపురం సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప, వీఆర్వో రమేష్, బి టి పి రాజ, పాపారాయుడు, సూరి, రవిచంద్ర, గుమ్మగట్ట వి ఆర్ లోకేష్ మల్లారెడ్డి, రామకృష్ణ, వీరభద్ర టిడిపి నాయకులు కార్యకర్తలు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి..

## జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్




పుట్టపర్తి. మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10న కొత్తచెరువు లో పర్యటించే అవకాశం ఉందని, అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనకు రానున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై జేసీ అభిషేక్ కుమార్, డిఆర్వో విజయసారథిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 10న కొత్తచెరువు లో ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉందని,ఈ పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించామని, ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమం త్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వైవిఎస్ శర్మ, డీపీవో సమత, డిఆర్డీఏ పీడి నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాసులు, డిఎంహెచ్ఓ పై రోజా బేగం, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గతంలో చేసింది చెప్పుకోక ఓటమి చూశాం..





**-ధర్మవరంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ప్రారంభం**
**-ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి,**
**సంక్షేమం గురించి వివరించిన శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మంచి తక్కువ.. చెప్పుకుంది మాత్రం ఎక్కువ అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ధర్మవరంలో ప్రారంభించారు. పట్టణంలోని శ్రీమారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, పట్టణ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందన్నారు. కానీ అన్ని అధిగమించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు గతంలో ఎప్పుడూ లేని విధంగా సంక్షేమ పథకాలు కూడా పెద్ద ఎత్తున ఇచ్చారన్నారు. కానీ ఎన్నికల సమయానికి మనం అది సరిగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోవడం వలనే ఆ రోజు ఓటమి చూశామన్నారు. కానీ అలాంటి తప్పు మరోసారి జరగకుండా ఉండకూడదనే ముఖ్యమంత్రి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఒక్కో బూత్ ఇన్ ఛార్జి కనీసం రోజుకు 50కుటుంబాల వద్దకు వెళ్లాలన్నారు. నాలుగైదు నిమిషాలు మాట్లాడి వారికి అందిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. ఇలా రోజుకి 50 చొప్పున పూర్తి చేస్తే తమ బూత్ మొత్తం ఆరేడు రోజుల్లో పూర్తి చేయవచ్చన్నారు. అందుకే కార్యక్రమం ప్రారంభించిన రోజు నుంచి 10రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. కేవలం చేసింది చెప్పడమే కాకుండా రానున్న నాలుగేళ్లలో ఏం చేస్తామో కూడా వివరించాలన్నారు. అంతే కాకుండా ప్రజలకు పథకాలు అందకపోతే.. ఎందుకు అందలేదు దీనిని ఎలా పరిష్కరించాలన్నది కూడా మనం చూడాలన్నారు. ఈ బాధ్యత కూడా మనపై ఉంటుందని శ్రీరామ్ అన్నారు...

**17వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం.**

ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పట్టణంలోని 17వ వార్డులో పరిటాల శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్ని వివరించారు. అలాగే ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సంక్షేమ పథకాలు అందలేదని చెప్పగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిశ సుధాకర్, సంద రాఘవ, కొత్తపేట ఆది, మహేష్ చౌదరి, మాజీ ఎంపీపీ లు మద్దిలేటి, వేణు గోపాలరెడ్డి, ఫణి కుమార్, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, బొట్టు కిష్ట, నాగూర్ హుస్సేన్, జింకల రాజన్న,. మాధవ రెడ్డి రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్ జేఎన్టీయూఏ ఎం ఓ యు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం లో బుధవారం తెలంగాణ రంగారెడ్డి జిల్లాకు చెందిన అడ్వంట్ గ్లోబల్ ఫౌండేషన్ వారు సెంటర్ పర్ ఫ్యుచర్ స్కిల్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి జేఎన్టీయూఏ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. మన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో అమరావతిలో క్వాంటమ్ వ్యాలి ఏర్పాటు చేయటం జరుగుతుంది. రాష్ట్రంలో మొట్టమొదటగా జేఎన్టీయూ అనంతపురం ఆ దిశగా ముందడుగు వేసిం దని, విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ లో కూడా తర్ఫీ దు ఇవ్వటానికి ఈ అవగాహన ఒప్పందం దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు మంచి ఉన్నతమైన, ఇండస్ట్రి నైపుణ్యానికి సంబంధించిన కార్యకలాపాలు విద్యార్థులను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఎంట్రెన్యూర్షిప్ కు సంబంధించన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ఒప్పందం వలన ఆఫిలియటెడ్ కళాశాలల, అనుబంధ కళాశాలలు, జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వీరు సాఫ్ట్ స్కిల్స్ తో పాటు ఎంప్లాయ్ బ్లిసిటి కల్పించడానికి కుడా ఈ ఒప్పదం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. తద్వారా విశ్వవిద్యాలయం పర్యావరణ వ్యవస్థను దేశం యొక్క భవిష్యత్ , సాంకేతికత అవసరాలకు అనుగుణంగా మార్చడం కోసం ఈ ఎం ఓ యు ఉపయోగపడుతుందని తెలిపారు.

అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈ ఎం ఓ యు లో ఎన్ ఎస్ డి సి, గ్లోబల్ ప్రమాణీకరించబడిన నైపుణ్యాలు ప్రోగ్రాములు, అడ్వాన్స్ ల్యాబరెటరీస్, డ్రోన్ కిట్స్, ఐ ఓ టి, అటానమస్ సిస్టమ్స్, క్వాటంకంప్యూటింగ్ కు సంబంధించనటువంటి ల్యాబ్స్ ను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు సిమ్యులేషన్, లైవ్ ప్రాజెక్టులకు సంబంధించన అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఆవిష్కరణలకు, పరిశోధనలకు, నైపుణ్యాభి వృద్ధిలో చొరవలు అమలుకు జేఎన్టీయూఏ, అనుబంధ కలశాలలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులు ఆచరనాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపయోగపడుతుంది.. ఈ ఒప్పందాన్ని విద్యార్థులు అందరు సద్వియోగం చేసుకొనేలా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ దోహదపడాలని తెలిపారు.

కార్యక్రమంలో ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య పి. సుజాత, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, , ఆచార్య ఎ. సురేష్ బాబు, ఆచార్య ఎ.పి. శివకుమార్, అడ్వెంట్ గ్లోబల్ ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రతినిధులు శ్రీనివాస భారతి పూడి, కిషోర్, సాయి శంకర్, జేఎన్టీయూఏ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, ఆచార్య టి. నారాయణ రెడ్డి, డాక్టర్ ఎస్. అరుణ మస్తాని, పి ఆర్ ఓ డాక్టర్ బి. ఓం ప్రకాష్, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ శారద, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి.విష్ణువర్ధన్, కలికిరి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వెంకటేశ్వర్ ఆన్ లైన్ ద్వారా పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి -సీఐ




**రాప్తాడు మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత చదువులు చదవాలని పాఠశాలకు ,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీఐ శ్రీహర్ష ఎల్ ఆర్ జి పాఠశాల విద్యార్థులకు సూచించారు . బుధవారం మండల పరిధిలోని చిన్మయి నగర్ లో ఉన్న ఎల్లార్జి పాఠశాలలో ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్ ఆధ్వర్యంలో ఇన్వెస్ట్యూర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ టీ వీ శ్రీహర్ష హాజరయ్యారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు గురువులు , తల్లిదండ్రులు చూపించే మార్గంలో పయనిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని వారే ప్రత్యక్ష దైవాలని విద్యార్థులకు ఆయన సూచించారు . విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు అదేవిధంగా చెడు వ్యసనాల బారిన పడకుండా స్నేహపూర్వంతో విద్యార్థులు మెలగాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్ మాట్లాడుతూ ఇన్వెస్ట్యూర్ కార్యక్రమ%శీ% ముఖ్య ఉద్దేశం పాఠశాలల్లో నాయకత్వ లక్షణాలను అలవాటు చేయడానికి కెప్టెన్, వైస్ కెప్టెన్ ,ప్రెఫెక్టను ఎంపిక చేస్తామని వారి ద్వారా క్రమశిక్షణ రాహిత్యంతో విద్యార్థులు మెలిగేలా చేస్తామని అన్నారు . అనంతరం కెప్టెన్ వైస్ కెప్టెన్ గా ఎన్నికైన విద్యార్థులకు సీఐ శ్రీహర్ష బ్యాడ్జీలను అందించారు సీఐ శ్రీహర్షను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

.

## మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో కొత్త మార్పులు

**-మోడల్ స్కూల్ అదనపు భవనాలను ప్రారంభించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యారంగంలో కొత్త మార్పులు చూస్తున్నామని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం మండలంలోని పోతుకుంట గ్రామంలో మోడల్ ప్రైమరీ పాఠశాల అదనపు భవనాలను ఆయన ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన భవనాలను ఆయన పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరమా అన్నది ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 13వేల చొప్పున అందిస్తున్నారన్నారు. పిల్లలకు సర్వేపల్లి విద్యామిత్ర ద్వారా పుస్తకాలు, బ్యాగులు సకాలంలో అందించారన్నారు. అంతే కాకుండా ప్రాథమిక స్థాయి నుంచే బలమైన పునాది ఉండేలా విద్యా రంగంలో మార్పు తీసుకొస్తున్నారని శ్రీరామ్ అన్నారు.

## జనసేన ఎమ్మెల్సీను కలిసిన జనసేన నగర అధ్యక్షులు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** జనసేన ఎమ్మెల్సీ, మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ ను జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు బుధవారం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య కాసేపు చర్చ జరిగింది. అనంతపురం నగరంలో జనసేన పార్టీ స్థితిగతుల గురించి హరిప్రసాద్ ఆరాదీశారు. జనసేన పార్టీ అనంతపురం నగరంలో బలంగా ఉందని, అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లోపు బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీలలో అడ్మిషన్లను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలి

## - 3 మేజర్ సబ్జెక్టు విధానాన్నే కొనసాగించాలని ఏఐడీఎస్ఓ రాష్ట్ర కమిటీ డిమాండ్



అనంతపురం, మేజర్ న్యూస్ : డిగ్రీ విద్యకు సంబందించిన గంధరగోళాలు నెలకొన్న నేటి పరిస్థితులలో ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ. మహేష్ క్రింది ప్రకటనను విడుదల చేశారు. ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేసి దాదాపు 3 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు డిగ్రీ అడ్మిషన్ల గురించి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. సమగ్రమైన జ్ఞానాన్ని అందించే మూడు సబ్జెక్టులతో సంబంధం కలిగిన 3 మేజర్ సబ్జెక్టుల విధానాన్ని తొలగించి, సింగిల్ మేజర్ విధానాన్ని, %జుూా%, ఇంటర్న్ షిప్ విధానాన్ని డిగ్రీ విద్యలో గత ప్రభుత్వం అమలు చేయడం వలన విద్య వ్యవస్థ పూర్తిగా చిన్నభిన్నమయ్యింది. నేటికీ డిగ్రీ సిలబస్ కు సంబందించి అటు లెక్చరర్లకు, ఇటు విద్యార్థులకు, సిలబస్ ను ఫ్రేమ్ చేస్తున్న ప్రభుత్వ అధికారులకు తెలియదు. కారణంగా డిగ్రీ విద్యలో జ్ఞాన సమూపార్జన పూర్తిగా లోపించింది. నేడు కూటమి రాష్ట్ర ప్రభుత్వం 2 మేజర్ విధానాన్ని అమలు చేస్తామని చెబుతూ ఇప్పటి వరకు ఎలాంటి సిలబస్ ని ఫ్రేమ్ చేయకపోగా కేవలం చర్చలతో కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తూట్లు పొడుస్తోంది. ఆశాస్త్రీయమైన విధానాల వలన విద్యార్థులకు చదువు దూరమవుతుంది. కావున 3 మేజర్ విధానాన్ని కొనగించాలని, డిగ్రీ అడ్మిషన్ లను ఆఫ్లైన్ లో నిర్వహించాలని ఏఐడీఎస్ఓ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

# వ్యవసాయ శాఖలో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి

## -గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసుల నాయక్ డిమాండ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా వ్యవసాయ శాఖ లో జరుగుతున్న అవినీతి అక్రమాల పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శ్రీనివాస్ నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2025 - 26 ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీతో అందించిన విత్తన వేరుశనగ కాయల పంపిణీలో భారీగా పక్కదారి పట్టించి భారీగా అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ఏళ్ల తరబడి జిల్లా వ్యవసాయ అధికారిగా పాతుకుపోయిన అధికారి సంపాదనే లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన వ్యవసాయ శాఖ బదిలీలలో పెద్ద ఎత్తున వసూలు చేసుకున్నారని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న విహెచ్ఎ బదిలీలల్లో ర్యాంకులు, మెరిట్ కాకుండా .... మండల వ్యవసాయ అధికారులు ఎవరు చెప్తే వారికే బదిలీ చేసినట్లు తెలిపారు. బదిలీలలో ఓడి చెరువు ఏవో కీలకంగా వ్యవహరించారని విమర్శించారు. సబ్సిడీవేరుశనగ బస్తాల లారీలను కూడా రాత్రి రాత్రి సరిహద్దులు దాటించి .. వేల రూపాయలు మామూలు తీసుకుని అక్రమాలకు పాల్పడిన జిల్లా వ్యవసాయ అధికారిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశామని, ఈ అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆయాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

## - ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని ఎంజీఎం హై స్కూల్ నందు బుధవారం ఏ ఐ టి యు సి అనుబంధ స్కూల్ ఆయాలు, స్వీపర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఐ టి యు సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ ఆయాలకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వారి ఖాతాల్లోకి జీతాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ల ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, స్కూల్ ఆయాలు అశ్విని, మాబున్ని, మునిరత్న, రేష్మ పాల్గొన్నారు.



# ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోయిన కిడ్నీ, పేగు, ప్లీహం

## - పదివేల మందిలో ఐదుగురికే వచ్చే డయాఫ్రమాటిక్ హెర్నియా

## - పుట్టుకతోనే ఉన్నా.. లక్షణాలు బయటపడితేనే గుర్తించే అవకాశం

## - విజయవంతంగా శస్త్రచికిత్స చేసి నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు




అనంతపురం, మేజర్ న్యూస్ : పదివేల మందిలో ఐదుగురికి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన డయాఫ్రమాటిక్ హెర్నియా అనే సమస్య అనంతపురంలో ఒక యువకుడికి వచ్చింది. అతడు తీవ్రమైన కడుపునొప్పి, ఎద భాగంలో నొప్పి, ఊపిరి అందకపోవడం, మూడు రోజులుగా వాంతుల లాంటి సమస్యతో అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతడికి తగిన వైద్య పరీక్షలు చేసి, సమస్య ఏంటో తెలుసుకుని, చికిత్స చేసిన ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.

"ఆ యువకుడికి సీఈసీటీ పరీక్ష చేస్తే అసలు విషయం తెలిసింది. అతడు ఎడమవైపు డయాఫ్రమాటిక్ హెర్నియాతో బాధపడుతున్నాడు. అతడి పొట్ట, ప్లీహం, ఎడమవైపు కిడ్నీ, పేగులు అవన్నీ కూడా ఎద భాగంలోకి వెళ్లిపోయాయి. సాధారణంగా గుండె, ఊపిరితిత్తులు ఉండే ఎద భాగాన్ని పొట్ట నుంచి వేరు చేయడానికి డయాఫ్రం అనే ఒక పొర ఉంటుంది. కానీ, ఈ రోగిలో పుట్టుకతోనే అది సరిగా ఏర్పడకపోవడంతో ఇవన్నీ ఎడమవైపు ఊపిరితిత్తి వైపు వెళ్లిపోయాయి. ఫలితంగా ఊపిరితిత్తి కుంచించుకుపోయి, అతడికి సరిగా ఊపిరి అందని పరిస్థితి ఏర్పడింది. దాంతోపాటు పొట్ట భాగంలో కొంత గ్యాంగ్రిన్ ఏర్పడే లక్షణాలు కూడా కనిపించాయి. దాంతో అతడికి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. అందులోభాగంగా తెరిచిచూస్తే పొట్ట, ప్లీహం, ఎడమవైపు మూత్రపిండం, కొంత పేగుభాగం అన్నీ ఎడమవైపు ఎదలోకి వెళ్లిపోయాయి. పొట్టభాగం మెలితిరిగిపోయింది. దాన్ని ముందుగా సరిచేసి, తర్వాత ఎడమ కిడ్నీని, లోపలకు వెళ్లిన పేగులను అన్నింటినీ మళ్లీ యథాస్థానంలో ఉంచాం. ప్లీహం మాత్రం పూర్తిగా మెలితిరిగిపోవడంతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. డయాఫ్రంను కూడా రెండు పొరలుగా రిపేర్ చేశాం. శస్త్రచికిత్స తర్వాత రోగిని రెండు రోజులు ఐసీయూలో ఉంచి గమనించాం. ఐదు రోజుల తర్వాత ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ పరిస్థితికి చేరుకోవడంతో అప్పుడు డిశ్చార్జి చేశాం.

### ఏమిటీ డయాఫ్రమాటిక్ హెర్నియా?

డయాఫ్రమాటిక్ హెర్నియా అనేది పుట్టుకతోనే వచ్చే సమస్య. ఇది అత్యంత అరుదైనది. పదివేల మందిలో కేవలం ఐదుగురికి మాత్రమే వచ్చే ఇబ్బంది ఇది. అయితే, దీనికి సంబంధించిన లక్షణాలు చిన్నతనంలోనే గమనిస్తే చిన్నవయసులో చాలా సులభంగా శస్త్రచికిత్సతో నయం చేయొచ్చు. కానీ ఈ కేసులో తల్లిదండ్రులు గమనించుకోకపోవడంతో 20 ఏళ్ల వయసు వచ్చి, ఆ తర్వాత లక్షణాలు ఉన్నట్టుండి తీవ్రతరం కావడంతో ఇప్పుడు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈ సమస్య ఒకవైపు లేదా రెండు వైపుల కూడా ఉండచ్చు. ఈ సమస్య లక్షణాలు ఏదో వ్యాధివల్ల వచ్చాయని కూడా పొరపాటు పడే అవకాశం ఉంది. కానీ, దీన్ని గుర్తించడమే కీలకం. ఎవరికైనా ఎద భాగంలో తీవ్రంగా నొప్పి వస్తూ, శ్వాస తీసుకోవడం ఇబ్బంది అయినా, వాంతులు అవుతున్నా, కడుపునొప్పి వస్తున్నా.. ఇలాంటి లక్షణాలన్నీ కలిపి వస్తే మాత్రం వెంటనే వైద్యులకు చూపించి శస్త్రచికిత్స చేయించాలి. ఇలా చేయించకుండా వదిలేస్తే శరీరంలో కణజాలాలు చనిపోతూ.. చివరకు ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది. ఊపిరితిత్తుల్లోకి ఇతర అవయవాలు చొచ్చుకుపోవడంతో అది రోజురోజుకూ చిన్నగా అయిపోతుంది. అందువల్ల లక్షణాలు కనిపించగానే ఎలాంటి ఆలస్యం చేయకుండా తగిన వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి" అని డాక్టర్ షాహిద్ సూచించారు.

# బుద్ధి ఉన్నవారు ఎవరు మాజీ ముఖ్యమంత్రిని అలా మాట్లాడరు

## - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలపై నగర మేయర్ వసీం ఆగ్రహం




అనంతపురం, మేజర్ న్యూస్ : నిన్నటి రోజున అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నీకు బుద్ధి ఉందా అంటూ ఆయన్ని కించపరిచే విధంగా మాట్లాడు తున్నారని బుద్ధి ఉన్న వారు ఎవరు మాజీ ముఖ్యమంత్రిని అలా మాట్లాడారని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం హితవు పలికారు. బుధవారం అనంతపురంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ మాజీ ముఖ్యమంత్రిని ఆ విధంగా మాట్లాడు తున్నాడంటే ముందు ఎమ్మెల్యేకి బుద్ధి ఉందా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో కేవలం సచివాలయాల ద్వారానే 1,20,000 మందిని సచివాలయం ఉద్యోగులుగా నియమిస్తే ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని అంటున్నారంటే అసలు ఎమ్మెల్యే గారికి బుద్ధి ఉందా అని సచివాలయం ఉద్యోగులు కూడా అనుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత నాలుగు రోజుల నుంచి ట్రాన్స్ఫర్లు నిర్వహిస్తున్నారే కనీసం అప్పుడైనా తెలుసుకోవాల్సింది ఎవరి హయాంలో సచివాలయ ఉద్యోగులను నియమించారన్నది తెలుసుకొని ఉంటే ఎవరికి బుద్ధి ఉందో తెలిసేదన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు ఐదేళ్లపాటు ప్రతినెలా పింఛను క్రమం తప్పకుండా వాలంటీర్లను ఇళ్ల వద్దకు పంపి పింఛన్ అందజేసేవారని గుర్తు చేశారు. ఆయన ప్రవేశపెట్టిన విధానాన్ని మీరు కూడా కొనసాగిస్తూ సచివాలయం ఉద్యోగుల చేత ప్రతినెల పింఛను ఇస్తున్నారని అది కూడా ఏదో కొత్త కార్యక్రమం నిర్వహించినట్లు ప్రతినెల పింఛన్ ఇవ్వడానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరము దాటుతున్న ఇప్పటిదాకా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక విమర్శలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిజంగా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే ఎందుకు సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేదని మీరే మీ ముఖ్యమంత్రిని ప్రశ్నించాలని హితవు పలికారు. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని జగన్మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని చేపడితే మీకు భయం వేసి ఆయన మీద ఎదురు దాడికి దిగుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన ప్రతి హామీకి క్యాలెండర్ ప్రకారం కుల, మత,పార్టీ తారతమ్యం లేకుండా నేరుగా ఖాతాల్లోకి జమ చేసే వారన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం అని చెప్పి ఇప్పటిదాకా చాలామందికి డబ్బులు పడకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఉచిత బస్సు అమలు చేయడానికి సంవత్సరం అవుతున్న ఇంకా వాయిదాలతో కాలయాపన చేస్తున్నారే గాని ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడూ అని మహిళలు ఎదురుచూస్తున్నారు అన్నారు. గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అంటున్నారే గాని ఎందుకు సమయానికి డబ్బులు వేయడం లేదు అని నిలదీశారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నడుస్తోందా రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుందా అన్న ప్రశ్న ప్రజల్లో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిరోజు ఏదో ఒక డైవర్షన్ రాజకీయం చేస్తూ కక్ష సాధింపు చర్యలతో పాలన చేస్తున్నారని విమర్శించారు.

# నేటి నుంచి క్యాజువాలిటీ సేవలు

## – ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం



అనంతపురం మేజర్ న్యూస్: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గురువారం నుంచి క్యాజువాలిటీ మెడికల్ సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను ప్రత్యేకంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని క్యాజువాలిటీకి కేటాయించామన్నారు. నేటి నుంచి ప్రతి రోజు 24 గంటల పాటు క్యాజువాలిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అనే లక్ష్యంగా చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్యాజువాలిటీ మెడికల్ విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వీటికి సంబంధించి ప్రత్యేక అధికారిని కూడా నియమిస్తామని తెలిపారు. వారి ద్వారా నిత్యం పర్యవేక్షణ ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని ఆయన తెలియజేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా క్యాజువాలిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇంటింటికి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు

## – టిడిపి అనంతపురం రూరల్ మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలన్నీ ఇంటింటికి... ప్రజలకు అందిస్తూ ముందుకు వెళుతుందని టిడిపి అనంతపురం రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయితీలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ మరియు క్లస్టర్ ఇంచార్జ్ జయ కృష్ణ, కో క్లస్టర్ రామాంజనేయులు, పాపంపేట తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పంచాయతీలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలను, లబ్ధిని కరపత్రాల ద్వారా ఇంటింటికి అందజేసి వివరించారు. తొలి ఏడాదిలోనే సూపర్ సిక్స్ హామీలలో ప్రధాన హామీలను అమలు చేశారని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, రూ.1500 హామీలను కూడా అమలు చేస్తారని మండల కన్వీనర్ ప్రజలకు తెలియజేశారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన సాకే చంద్రశేఖర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బుద్ధుని ప్రతిమను అందజే శారు. సాకే చంద్రతో పాటు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు



దాదాఖ లం దర్, యువ జన విభాగం అనంతపురం నగర అధ్య క్షుడు శ్రీనివా సదత్త జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సం దర్భంగా పార్టీ బలోపేతం పై నాయకులను జగన్ దిశానిర్దేశం చేశారు. పార్టీలో యువజన విభా గం ఎంతో కీలకమని, కూటమి ప్రభుత్వ వైఫల్యా లను ప్రజ ల్లోకి తీసుకె ళ్లాలని సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా యువజన విభాగాన్ని పటి ష్ఠం చేయాలని, కష్టపడి పని చేసే వారికి తప్పకుండా న్యా యం చేస్తామని జగన్ భరోసా ఇచ్చారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

## – మంత్రి పయ్యావుల కేశవ్‌కు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు హాజర నమోదు వీడియో కాల్స్ చేయడం ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, జి ఎస్ డబ్ల్యూ ఎస్ పంచాయతీరాజ్ శాఖను వేరుచేసి మాకు పంచాయతీరాజ్ వర్కులు మాత్రమే అప్పజెప్పాలని తెలపాలని, పంచాయతీ కార్యదర్శిల రీ గ్రూపింగ్ సమస్యను కూడా మంత్రికి సమైక్య నాయకులు వివరించారు. మంత్రి స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, అలాగే పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా ఒకసారి పంచాయతీరాజ్ శాఖ మంత్రిని కలిసి మాట్లాడాలని కేశవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శుల సమైక్య నాయకులు రాఘవ, నాగరాజు, హరీష్, వెంకటనారాయణ, హరి కుమార్, కూడేరు మండలం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అనంతపురం నగరంలో యువతుల మిస్సింగ్ ఘటనలపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలి

## – భారత జాతీయ మహిళా సమాఖ్య



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో వరుసగా చోటుచేసుకుంటున్న యువతుల మిస్సింగ్ సంఘటనలు జిల్లా ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత పది రోజులుగా జిల్లా పరిధిలోని అనేక పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయి. ఈ ఘటనలు నగరంలో మహిళల భద్రతపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి అని ఈ నేపథ్యంలో, భారత జాతీయ మహిళా సమాఖ్య అనంతపురం జిల్లా కమిటీ తరఫున డిఎస్పి కి వినతి పత్రం అందజేశారు. ఇటీవల నమోదైన మిస్సింగ్ కేసులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి అని మిస్సింగ్ కేసుల వెనుక ఉన్న అసలు కారణాలను బయటపెట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించాలి అని మహిళా నాయకురాళ్ళు, విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై జిల్లా పోలీస్ యంత్రాంగం సమీక్ష జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి అని మానవ అక్రమ రవాణా, గూండా మూలాలు ఉన్నట్టయితే వాటిపై కఠినంగా ఎదుర్కొనాలి అని డి.ఎస్.పి కి విన్నవించారు. పోలీసు శాఖ బాధితులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పై వేగవంతంగా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం అని మా సమాఖ్య పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటుంది అని మహిళా నాయకురాలు స్పష్టం చేశారు.

# న్యాయస్థానాలలో న్యాయమూర్తుల నియామకాలలో వారి దామాషా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేయాలి

## – రిటైర్డ్ జిల్లా జడ్జి, ఎం. కృష్ణప్ప

అనంతపురం మేజర్ న్యూస్: మన భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ఉన్న ప్రతి పౌరునికి సమాన హక్కులు ఉండాలని నిర్దేశించడం జరిగినదని రిటైర్డ్ జిల్లా జడ్జి, ఎం. కృష్ణప్ప తెలిపారు. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఈ దేశంలో ఉన్న ఉద్యోగాలలో కూడా సమాన హక్కులు పొందే అవకాశం మన రాజ్యాంగం మనకు ప్రసాదించిన ఒక వరం లాంటిది. కానీ రాజ్యాంగం అమలులోనికి వచ్చి 75 సంవత్సరములు గడిచినా భారతదేశంలో ఉన్నటువంటి ఉన్నత న్యాయస్థానాలలో న్యాయమూర్తుల నియామకాలలో మాత్రం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం చాలా బాధాకరం. అయితే ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి అయినా గౌరవ బి.ఆర్. గవాయ్ ఉన్నతమైన మనసుతో ఆలోచించి భారతదేశంలోని ఉన్నత న్యాయస్థానాలలో కూడా అనాదిగా అణచివేయబడిన ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు అమలు చేయాలని భావించడం ఈ దేశం గర్వించదగ్గ విషయం. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల వారు సర్వదా రుణపడి ఉంటారని కోరుకుంటున్నాను. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు ఈ సందర్భంగా భారతదేశంలో అనాదిగా అణచివేతకు గురైన వెనుకబడిన తరగతుల వారు దేశ జనాభాలో 50% పైగా ఉన్నారు అని వారికి కూడా దేశంలో ఉన్నత న్యాయస్థానాలలో న్యాయమూర్తుల నియామకాలలో వారి దామాషా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేసి, వెనుకబడిన తరగతుల వారికి న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకం ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల వారికి గతంలో ఎవ్వరూ చేయని న్యాయం చేస్తారని భావిస్తున్నాను. మన భారతదేశ ప్రధానమంత్రి, మంత్రివర్గం, పార్లమెంటు సభ్యులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు, మేధావులు, ప్రజలందరూ ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారి ఆలోచనను బలపరిచి, దానిని అమలు చేయాలని కోరుకుంటున్నాను. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ధన్యవాదములు తెలియజేశారు.

# హలుకూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలో హలుకూరు గ్రామం నందు సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు తెలియజేసే కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు తోటి నాయకులు క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కో కన్వీనర్ చన్నప్ప,, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మారుతి ప్రసాద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు,పంచాయితీ టిడిపి కన్వీనర్ ఆనంద్, డైరెక్టర్ విరూపాక్ష తదితరుల సర్వక్షంలో .ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్, మాజీ పంచాయతీ కన్వీనర్ చెన్న బసప్ప, డీలర్ హిమంత రాజు, మాజీ సర్పంచ్ ప్రకాష్, సుబ్బారావు, ఐ టీడీపీ రఘు, ఈరన్న, రఘు, ఆనంద్ తదితరుల సమక్షంలో విచ్చేసిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేయడంతో పాటు వారి సమస్యలను అక్కడికక్కడే మన టిడిపి ఆప్ ద్వారా టిడిపి కార్యాలయానికి పంపే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ప్రభుత్వం ప్రతి ఇంటికి ఏడాదిలో సంక్షేమ పథకాలు అందించినట్లు కన్వీనర్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో హలుకూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా ఆరోగ్య శాఖ ఎస్ఈను సస్పెండ్ చేయాలి

**- జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సచివాలయాలలో వైద్య ఉద్యోగుల బదిలీలల్లో ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేసిన జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ ఎస్సీ రామ్మోహన్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన దళిత సంఘాల నాయకులతో కలిసి ఎస్ ఈ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల సాధారణ పరిధిలో భాగంగా 5 సం" పని చేసిన సిబ్బందిని బదిలీ చేయాలని, సొంత మండలము సొంత వార్డ్ లో కాకుండా మార్పు చేయాలనీ, స్పోజ్ కేసు విధానంలో కూడా వీలైనంత దగ్గర గా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అయితే పబ్లిక్ హెల్త్ శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ రామ్మోహన్ రెడ్డి తన కులస్తులకు పెద్ద పీట వేసి కౌన్సిలింగ్ లో ఆప్షన్స్ పెట్టుకున్న సచివాలయ ఉద్యోగులను ఏ ఒక్కరికి చేయకుండా, ప్రశ్నించిన సచివాలయ ఉద్యోగులను అనంతపురం జిల్లా బార్డర్ కు స్థానాలు కేటాయిస్తామని చెప్పి, ముడుపులు సమర్పించుకునే అర్థం వచ్చేలా వ్యవహరించి ఎస్సీ, ఎస్టీలకు ప్రవర్తించి తీవ్ర అన్యాయం చేశారనీ విమర్శించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బదిలీలపై సమగ్ర విచారణ జరిపి ఎస్ ఈ రామ్మోహన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.


# అరుదైన శస్త్ర చికిత్సతో పేదలకు మెరుగైన వైద్యం

**- జనరల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స**

**- వైద్యులను అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం**



అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను పేద రోగికి ఉచిత వైద్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సిండికేట్ నగర్ కు చెందిన నస్రిన్ అనే 44 సంవత్సరాల మహిళకు గొంతులో వాపు ద్వారా తీవ్రమైన నొప్పి కలిగింది. దీంతో ఆమె నగరంలోని అనేక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళింది. వారు శస్త్ర చికిత్స అవసరమని సూచించారు. దీంతో ఆమె హైదరాబాద్ బెంగుళూరు వంటి నగరాలకు వెళ్లాలని సూచనలు చేశారు. దీంతో ఆమె గత నెల 18వ తేదీన ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ విభాగానికి చేరుకుంది. దీంతో ఆమెను పరీక్షించిన వైద్యులు రమణా నాయక్ ఆమెకు శస్త్ర చికిత్స చేద్దామని సూచించారు. ఆమెకు పరీక్షలు చేసిన అనంతరం గొంతులో భారీ కణతి ఉందని గుర్తించడం జరిగిందన్నారు. దీంతో వైద్యుల బృందం డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ రమణ నాయక్, డాక్టర్ హరి, డాక్టర్ లాలస, డాక్టర్ నవీన్, డాక్టర్ సౌజన్య, విరుచి తదితర వైద్యుల బృందం గత నెల 27వ తేదీన ఆమెకు శస్త్ర చికిత్స చేశారు. దీంతో భారీ మోతాదులో ఉన్న కణతిని తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండడంతో ఆమెను బుధవారం వైద్యుల బృందం ఆమెను డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉందని వైద్యుల బృందం తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యుల బృందాన్ని సిబ్బందిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ప్రత్యేకంగా అభినందించారు.



# రైతుల నుండి సేకరించిన ధాన్యానికి నగదు చెల్లించాలి

**- ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ. మల్లికార్జున**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:రైతుల నుంచి వంద కోట్ల విలువగల వరి దాన్యం పంట కొనుగోలు చేసి మూడు నెలలు కావస్తున్నప్పటికీ నేటికి రైతులకు అంద చేయక పోవడం సిగ్గు అనిపించేలా లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ .మల్లికార్జున ఘాటుగా విమర్శించారు. మే నెలలో ప్రభుత్వం కొనుగోలు చేసి ఇంతవరకు ఇవ్వకపోతే ఏలా అని బుధవారం అమ్మిన రైతులతో కలసి జిల్లా రెవిన్యూ అధికారిని మల్లికార్జున రైతులు పడుతున్న ఇబ్బందులు డి ఆర్ ఒకి వివరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ లక్షల పెట్టుబడులు పెట్టి పండించిన పంటను ప్రభుత్వం చేతిలో పెడితే ఇదేనా రైతుల పట్ల ప్రభుత్వం చూపించే ప్రేమా అని ఆయన నిలదీశారు.

బొమ్మనహాల్, కణేకల్ మండలాల్లో సుమారు పదివేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఆర్భాటంగా కొనుగోలు చేసిందన్నారు. అయితే ఇప్పటివరకు ఇందుకు సంబంధించి రూ. 10 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. రెండు మూడు రోజుల్లోపు డబ్బు చెల్లిస్తామని చెప్పి సేకరించిన ప్రభుత్వం మూడు నెలలైనా డబ్బు ఇవ్వకపోతే రైతులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. రైతులకు డబ్బు కోసం అధికారుల చుట్టూ ప్రదర్శనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే తమ డి ఆర్ ఒని కలిసి రైతుల సమస్యను వివరించినట్లు మల్లికార్జున చెప్పారు. రెండు రోజుల్లోపు డబ్బులు చెల్లించకపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ధర్నా చేస్తామని మల్లికార్జున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున,తిప్పే స్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, టి నారాయణస్వామి, రాయదుర్గం తాలూకా రైతు సంఘం కార్యదర్శి తిప్పేస్వామి, రైతులు రామాంజనేయులు, ఆనందు, తిమ్మప్ప, గోవిందు, పెద్దిరెడ్డి ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# 5న శ్రీ జగన్నాథ రథయాత్ర జయప్రదం చేద్దాం



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలో త్వరలో నిర్మాణం చేపట్టనున్న శ్రీ జగన్నాథ ఆలయ నిర్మాణం పురస్కరించుకొని బెంగళూరు నుంచి 38 అడుగుల రథం ను పట్టణములో జులై 5 న ఊరేగింపు ను దేవాలయ నిర్మాణ ప్రాంతానికి చేరుకునే విధంగా రథయాత్రను నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆలయ నిర్వాహకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. దాదాపు 12 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న జగన్నాథ దేవాలయంలో పట్టణంలోని అత్యంత సుందరంగా నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. జగన్నాథ దేవాలయం హిందూపురంలో నిర్మించడం మనందరి అదృష్టమని దీనికోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ రథయాత్ర ను పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుంచి చిన్న మార్కెట్ గాంధీ సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ గుర్నాథ్ సర్కిల్ రిలయన్స్ మీదుగా పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో దేవాలయ నిర్మించే భూమి వద్దకు రథం చేరుకుంటుందని ఈ రథయాత్ర లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జగన్నాథ రథమృతం మహా ప్రసాదం ఉంటుందని ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కార్యదర్శి గోవింద చరణ్ దాస్, గోవర్ధన్ దాస్, సత్య నారాయణ రెడ్డి, సప్తగిరి సత్యం, లయన్స్ క్లబ్ కలిపి లక్ష్మీనారాయణ, రవిశంకర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

**- పిజిఆర్ఎస్ అర్జీలను సంభందిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్: జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రగతి పనులకు మరియు పరిశ్రమలకు అవసరమగు భూ సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, పి జి ఆర్ ఎస్,ఈ సర్వే,ఆధార్ సీడింగ్,ఆడంగల్ కరప్షన్,ఆర్ ఓ ఆర్,వెబ్ ల్యాండ్, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసి వివిధ రకాల పరిశ్రమలకు మరియు వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కవ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని,తలసరి ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనులు చేయించాలని, పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండల తహసీల్దారులు,సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి వెళ్లాలి పరిశీలించినట్లు క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు ఉండాలన్నారు, సర్వే ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి పీజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి అందుకు సంబంధించిన ఆధారాలు అందించాలన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అర్జీదారుల అందజేసిన అర్జీలకు సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్ ని గడువు లోగా పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. నాణ్యతతో రీ సర్వే పనులను వేగవంతం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తదితరులు పాల్గొన్నారు.




## డిగ్రీ కళాశాలలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభం

**– సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపల్ డా. యం. ప్రగతి**

హిందూపురం మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థికి కనీస ఆంగ్ల, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. డిగ్రీలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థినుల కోసం స్థానిక ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగాలు దాదాపు నెల రోజులపాటు వేరువేరుగా నిర్వహించబోయే సర్టిఫికెట్ కోర్సుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. నూతన విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకునే మెలకువలు, కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆంగ్ల అధ్యాపకులు రంగనాయకులు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పార్వతి లను ప్రిన్సిపల్ అభినందించారు. 30 రోజులపాటు కొనసాగే రెండు సర్టిఫికెట్ కోర్సులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.శ్రీధర్, అధ్యాపకులు డా. ప్రకాష్ రావు, భోజప్ప, అమరేష్, నందిని, అప్సనా భాను, ఉపేంద్ర, అనూష, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు పాల్గొన్నారు.

## తెగుళ్లను నివారించాలంటే విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి : ఏవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఖరీఫ్ 2025-26 సీజన్లో వేరుశనగ పంట, ఇతర పంటలు సాగు చేసే రైతులు విత్తన శుద్ధి చేసుకుని పంటలు సాగు చేయడం ద్వారా ... తెగుళ్లను అరికట్టి... మంచి దిగుబడులను పొందవచ్చునని ఏవో వెంకట కుమార్ సూచించారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం కొడిమి, నరసనాయని కుంట గ్రామాల రైతు భరోసా పరిధిలో ఏవో వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఏవో మాట్లాడుతూ రైతులు వేరుశనగలో విత్తన శుద్ధి ఇమిడా క్లోప్రిడ్ , ఎం -45 తో విత్తన శుద్ధి చేసుకుంటే 60 రోజుల వరకు రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించుకోవచ్చునని,. మచ్చ తెగులును, వేరు కుళ్ళు తెగులను నివారించవచ్చునని తెలిపారు. జిల్లా రైతు శిక్షణ కేంద్రం అధికారిని రూమనా బేగం మాట్లాడుతూ 30-45 రోజులకు లోపు జిప్సం వేసుకున్నట్లయితే కాయల సైజు,నాణ్యత,పెరిగి నూనె శాతం కూడా పెరిగి,దిగుబడి పెరుగునని తెలిపారు. పచ్చ పురుగు నివారణకు మొదటి దశలు వేప నూనెను మరియు సర్ఫ్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. రైతులు ఖరీఫ్ లో కంది, ఆముదము చేసుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్న, ఆముదం పంటలను ఏవో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మల్లికార్జున, భాగ్యశ్రీ, అలేఖ్య,బి. మురళి కృష్ణ, గ్రామ రైతులు ఇన్సూరెన్స్ ప్రతినిధులు రఫీ గ్రామ ఉద్యాన సహాయకులు రాజేశ్వరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేయడం జీవితంలో ప్రతి ఉద్యోగికి ముఖ్యమైన ఘట్టము : ఎస్పీ





పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసిన 8 మంది ఉద్యోగ పదవీ విరమణ చేయడంతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిలిం ద్వారా పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, వారి యొక్క తీపి జ్ఞాపకాలను వాటి ద్వారా స్క్రీన్ పై ప్రదర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... విధి నిర్వహణలో వీరు అందించిన సేవలను కొనియాడారు. 35, సంవత్సరాల పాటు వీరు పోలీసు శాఖలో అంకితభావంతో పని చేశారని జిల్లా ఎస్పీ ప్రశంసిం చారు. కాకి వెనక ఎన్నో కష్టాలు ఉంటాయని, వాటిని అన్నిటిని అధిగమించి ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారన్నారు ఇన్నాళ్లు పోలీసుశాఖలో చక్కటి పనితీరును కనబరిచారని, ఇకనుండీ కుటుంబ సభ్యులతో ఆయు ఆరోగ్యాలతో, ప్రశాంత జీవితం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు.విధి నిర్వహణలో ఎస్పీ వి రత్న సహకారం మరువలేనిది అని పదవీ విరమణ ఉద్యోగులు కొని యాడారు. వయసు రీత్యా ఆరోగ్య కారణంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమకు విధులలో చక్కటి సహకారం అందించడం వల్లే ఈరోజు సంతోషంగా పదవి విరమణ పొందుతున్నామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ, ఎస్బి,సిఐ బాలసుబ్రమణ్యంరెడ్డి,ఆర్ ఐ లు మహేష్, వలి, సూపర్డెంట్లు సరస్వతి మల్లికార్జున , వెల్ఫేర్ సిబ్బంది, శ్రీరాములు నరేష్,ఏఆర్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోరాట పటిమకు పట్టం... ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఓతురు పరమేష్ ఎన్నిక

- **జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం పోరాటం**
- **జిల్లాలో ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం పాఠశాలలో విలీనానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాం..**
- **సంక్షేమ హాస్టల్లో పునర్నిర్మాణం కోసం భవిష్యత్తు పోరాటం**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యార్థి విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ చూపిన పోరాట పటిమకు పట్టం కడుతూ జూన్ 27వ తేదీ నుండి 30 తేదీ వరకు కేరళలో జరిగిన జాతీయ ఎస్ఎఫ్ఐ మహాసభలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనంతపురం నుంచి అనంతపురం జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న ఓతురు పరమేష్ ఆల్ ఇండియా కమిటీ (కేంద్ర కమిటీ) సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడానికి సహకరించిన ఎస్ఎఫ్ఐ అఖిలభారత కమిటీ అదేవిధంగా రాష్ట్ర కమిటీ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యా ప్రైవేటీకరణ కాషాయీకరణ చేయడానికి ఒక గొప్ప ప్రయత్నం చేస్తుంది దీనికి వ్యతిరేకంగా భవిష్యత్తులో విద్యార్థులను చైతన్యం చేస్తూ గొప్ప పోరాటానికి శ్రీకారం చుట్టపోతున్నా, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్వాగతిస్తూ ప్రభుత్వ పాఠశాలను తొమ్మిది రకాలుగా విభజించి పేద మధ్యతరగతి వెనకబడినటువంటి విద్యార్థులను ప్రభుత్వ విద్య నుంచి దూరం చేస్తే పనిచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన విధానాలను మార్చుకొని రాష్ట్రవ్యాప్తంగా మూసివేస్తున్న పాఠశాలలను పున ప్రారంభించాలని పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందే విధంగా ప్రయాణాన్ని సాధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జిల్లాలో బీసీ,ఎస్సీ,ఎస్టీ సంక్షేమ హాస్టల్ పరిస్థితి దయనీయంగా మారింది. సంక్షేమ హాస్టల్లో పట్ల విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడవాలి ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా శిధిల వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ పునర్నిర్మాణ సాధన కోసం జిల్లాలో ఉన్నటువంటి కేంద్ర విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో అధ్యాపక పోస్టులు భర్తీ కోసం పూర్తిస్థాయిలో సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణం కోసం సమస్యల పరిష్కార సాధన కోసం భవిష్యత్తులో పోరాటాలు కొనసాగిస్తాం అన్నారు. అదేవిధంగా కరవుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్యా మాఫియా కు వ్యతిరేకంగా ఫీజుల నియంత్రణ చట్టం సాధన కోసం భవిష్యత్తులో పోరాటాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా పరమేష్ తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన గుంతకల్లు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బాసిద్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : తాడేపల్లిలో జరిగిన యువజన విభాగం రాష్ట్రస్థాయి సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిని గుంతకల్లు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బాసిద్ కలవడం జరిగింది. ఈ సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ మరియు అనంతపురం జిల్లా నియోజకవర్గం అధ్యక్షులు పాల్గొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ యువజన విభాగం నియోజకవర్గాల అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు అమలు కోసం ప్రజల పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాబోవు రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రతి నియోజకవర్గం నుండి యువజన విభాగం నాయకులకు పెద్దపీట వేస్తామని తెలిపారు.